Crime News
తెలుగు దినపత్రిక
గురువారం, ఆగస్టు 20, 2026 | సంపుటి - 20 | సంచిక 322 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

### రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట

### రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదం



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో 2లో



### ప్రతి రైతుకు సకాలంలో

# రుణాలు అందాలి

అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు.

### బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి

### వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి

### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన

హైదరాబాద్ : రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ-ూఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా తరువాయి 2లో



# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

### సంస్కరణలపై సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ : నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. 2లో



### కోల్‌కతా హోటల్‌లో

## అగ్నిప్రమాదం

**అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో 9మంది మృత్యువాత**

**మృతులంతా చికిత్స కోసం వచ్చిన బంగ్లాదేశీయులుగా గుర్తింపు**

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మిర్జా గాలిబ్ వీధిలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో 9 మంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 1.45 నిమిషాలకు ప్రమాదం చోటుచేసుకున్నది. తరువాయి 2లో



### టేబుల్‌పై డిఎంకె

## అవినీతి ఫైల్స్

**వాటిని అప్పడే తెరిచేలా చేయకండి**

**తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు**

చెన్నై : ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ 2లో

### అర్హులు ఓటరు జాబితాలో..

# అనర్హులు జాబితా బయట

### ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం



హైదరాబాద్ : అర్హులైన ఓటరు మిగలకూడదు.. అనర్హుడు ఓటరు జాబితాలో చేరకూడదని ఉన్నతాధికారులకు తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎన్నిక సంఘం కార్యాలయంలో ఎస్ఐఆర్ సర్-2026పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓలు, ఈఆర్ఓలతో సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని వారిని ఆదేశించారు. అనామలీస్, నో- మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. 2లో



2

### సినిమా టిక్కెట్లపై

## ప్రభుత్వం కీలక ఆదేశాలు

**థియేటర్ స్క్రీన్స్ ఆధారంగా రేట్లు**

**ఐదు షోలకు అనుమతి..**

**ఆదాయంలో కార్మికులకు వాటా**

హైదరాబాద్ : తెలంగాణలో సినిమా టికెట్ రేట్లపై ప్రభుత్వం కీలక జీవో జారీ చేసింది. స్పెషల్ థియేటర్స్ కేటగిరీని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 7.1 సౌండ్, 2కె/4కె స్క్రీన్లకు స్పెషల్ కేటగిరీ వర్తించనుంది.

### బెట్టింగ్ యాప్స్

# ప్రమోషన్ కేసు

### నటి నిధి అగర్వాల్‌కు ఇడి ప్రశ్నలు

హైదరాబాద్ : బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు సంబంధించిన కేసులో సినీ నటి నిధి అగర్వాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన విచారణలో ఆమె ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించి కుదుర్చుకున్న కాంట్రాక్టులు, వాటి కాలపరిమితి, ప్రచారం కోసం అందించిన కంటెంట్, సోషల్ మీడియా లేదా ఇతర వేదికల ద్వారా నిర్వహించిన ప్రమోషన్స్‌పై కూడా ఈడీ అధికారులు వివరాలు సేకరించినట్లు సమాచారం. ఇక బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు నిధి అగర్వాల్‌కు అందిన రెమ్యునరేషన్‌పై కూడా ఈడీ అధికారులు 2లో

### 22/ఎ సమస్యకు

# ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం




### ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి

### పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి

### అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం

హైదరాబాద్ : నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 2లో



## ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృధా

**భూసేకరణలో బాధితులను పట్టించుకోరా**

**కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

హైదరాబాద్ : ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయపడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తరువాయి 2లో

### రెండేళ్లలో రూ.25 కోట్లతో

# 548 పనులు చేపట్టాం



**ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**రెండేళ్ళలో 1800కోట్లతో పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి**

**చంద్రబాబు ముందుచూపు వల్లే ఏలేరు ఆయకట్టుకు నీరిస్తున్నాం**

**- అసెంబ్లీలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

అమరావతి : ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు, తాగు నీటి సరఫరా పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం అసెంబ్లీలో యల్లసిరి కెనాల్ పనులు, ఏలేరు జలాశయం పరిధిలోని ఆయకట్టుకు నీటి సరఫరాపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సమస్యలను పరిష్కరిం చేందుకు అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో 2లో

# గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

### అనర్హులతో పేపర్లు దిద్దించిన ఘనత ఆనాటి వైసిపిది

### ప్రైవేట్ ఏజెన్సీలకు పేపర్లు దిద్దే బాధ్యత అప్పగింత

### ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులకు అప్పగింత

### అసెంబ్లీలో ఆనాటి దుర్మార్గాన్ని ఏకరువు పెట్టిన చంద్రబాబు



అమరావతి : వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. 'గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. 2లో

# 22/ఎ సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ది పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

# కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం

అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. దట్టమైన పొగ కమ్ముకోవడం వల్ల పై అంతస్తులకు చేరుకోవడానికి అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందిపడింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

# నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్-2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు

ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఒక్కో ప్రమోషన్‌కు ఎంత మొత్తంలో పారితోషికం తీసుకున్నారు, ఆ మొత్తాలు ఏ విధంగా చెల్లించబడ్డాయి, ఎవరి నుంచి చెల్లింపులు వచ్చాయి వంటి అంశాలపై అధికారులు వివరాలు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు లేదా వారికి సంబంధించిన వ్యక్తులు నిధి అగర్వాల్ బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసిన డబ్బు లావాదేవీలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. ఆ చెల్లింపులు ప్రమోషనల్ కాంట్రాక్టులకు సంబంధించినవేనా, వాటికి సంబంధించిన పత్రాలు ఉన్నాయా అనే అంశాలపై కూడా విచారణ జరిగినట్లు తెలుస్తోంది.

# పుణె జిల్లాలో దారుణ ఘటన

**బాలికపై అత్యాచార యత్నం...హత్య**

**యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

పుణె,ఆగస్ట్19 : మహారాష్ట్రలోని పుణె జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 9 ఏళ్ల బాలికపై పొరిగింటి వ్యక్తి అత్యాచారం చేసి హత్యకు పాల్పడ్డాడు. ఆ పొరుగింటి 25 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని, కేసును త్వరితగతిన విచారించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు పుణె-నాసిక్ జాతీయ రహదారిని దిగ్బంధించారు పుణె జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన బాధిత బాలిక నాలుగో తరగతి చదువుతోంది. ఆమె తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. మంగళవారం అనారోగ్యంగా ఉండటంతో బాలిక పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయింది. మధ్యాహ్న సమయంలో తల్లిదండ్రులు ఇంట్లో లేని విషయాన్ని తెలుసుకున్న నిందితుడు బాలికను లైంగికంగా వేధించాడు. అనంతరం గొంతు నులిమి హత్య చేశాడు బాలిక ఇంట్లో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కలిసి పరిసర ప్రాంతాల్లో గాలించారు. గంటల పాటు వెతికినా ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆ బాలిక కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి నిందితుడు కూడా వెతికాడు. దర్యాప్తులో భాగంగా పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి కనిపించాడు. వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతడు నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు ఓ వాగు సమీపంలోని చెట్టు కింద బాలిక మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఘటనాస్థలాన్ని ఫోరెన్సిక్ బృందం పరిశీలించి కీలక ఆధారాలను సేకరించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలని, కేసును త్వరితగతిన విచారించాలని బాలిక కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. అఉ౼ఓ౼ఊఇ కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారని నిలదీసారు. మార్కులు తగ్గించడం.. పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు. తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి.. డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారని ఆనాటి అక్రమలాపై చంద్రబాబు ఏకరువు పెట్టారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ.. 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైందన్నారు. వైకాపా హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి.. పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాల్సిందేని చంద్రబాబు అన్నారు. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైకాపా నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదని సీఎం చంద్రబాబు అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 315 ప్రకారం ఏపీపీఎస్సీ ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చే అధికారులను గ్రూప్-1 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారని, ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు. అలాంటి పరీక్షల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజలు, ఉద్యోగార్థులు ఈ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీలో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని తాను చాలాసార్లు చెప్పానని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు.

# రెండేళ్లలో రూ.25 కోట్లతో 548 పనులు చేపట్టాం

ఇటీవలే పరిశీలనలు చేపట్టామని మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు నీరందించాలనే ముందుచూపుతో నాడు చంద్రబాబు పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంను నిర్మించారని పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ 53 వేల ఎకరాల ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు, 1.48 లక్షల ఎకరాల పుష్కర ఆయకట్టుకు సాగు, తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పోలవరం ఎడమ కాలువ పనులపై రూ.1,800 కోట్లు ఖర్చు చేసి, అత్యంత క్లిష్టమైన పాంపా, తాండవ, ఏలేరు నదుల క్రాసింగ్ పనులతో పాటు 11 హైవే క్రాసింగ్ వంతెనల పనులను పూర్తి చేశామని తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంతో పాటు పోలవరం ఎడమ కాలువ పనులను ముందుకు తీసుకెళ్లడం వల్లే ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగు నీరు అందించే పరిస్థితి ఏర్పడిందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి అవసరాల కోసం 950 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏలేరు ఆయకట్టుకు ఇప్పటివరకు 2.6 టీఎంసీల నీటిని పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఏలేరు నదీగర్భంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా బెడ్ లెవల్ పడిపోయిందని, దీంతో గ్రావిటీ ద్వారా నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 548 ౹ాడఓ పనులకు రూ.25 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏలేరు ఆయకట్టుకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరో రూ.15.84 కోట్లతో ఓ అండ్ ఎం పనులకు ప్రతిపాదనలు పంపామని మంత్రి వెల్లడించారు.

# బాంబు పేల్చిన సుష్మితా పటేల్

**సిఎం రేవంతా..పొంగులేటా...అర్థం కావండ లేదు**

**కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకుంటే ఒంటరిపోరాటం**

**తెలంగాణ రాజకీయాల్లో కాక రేపిన కొండాసురేఖ తనయ**

**వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి మల్లు రవి**

వరంగల్ : మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మితా పటేల్ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ కాక రేపుతున్నాయి. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని అన్నారు. 'పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు' అని సుష్మితా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా? అని సుష్మితా పటేల్ సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు. రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మితా పటేల్ ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మితా పటేల్ ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మితా పటేల్ వ్యాఖ్యానించారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసేలా సుష్మిత వ్యాఖ్యలు ఉన్నాయని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పూర్తి వివరాలు తెప్పించుకున్న తర్వాత ఆమెపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రూపారెడ్డి హత్య కేసులో సంచలన విషయాలు

**హత్యకు పాల్పడింది ..అదే స్కూల్‌లోని ఇద్దరు టెన్త్ స్టూడెంట్స్**

**జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ప్రిన్సిపల్ హత్య**

**వివరాలు తెలియడంతో విస్తుపోయిన టీచర్లు, స్టూడెంట్స్**

నల్గొండ,ఆగస్ట్19 : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కె.రూపారెడ్డి హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె నిర్వహిస్తున్న పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులే రూపారెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. డబ్బుల కోసమే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటనలో విద్యార్థుల పాత్ర బయటకు రావడంతో తోలి విద్యార్థులు,టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి దుర్మార్గానికి ఒడిగడతారని అనుకోలేదని అంటున్నారు. ఈ నెల 11న కొండమల్లేపల్లి మండలంలోని వేర్వేరు తండాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాస్క్, హుడీ ధరించి రూపారెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు. ఒక విద్యార్థి ఇంట్లోకి వెళ్లి డబ్బులు ఇవ్వాలని బెదిరించగా.. ఆమె ప్రతిఘటించారు. మాస్క్ ఊడిపోవడంతో విద్యార్థిని గుర్తించి కేకలు వేశారు. గుర్తింపు బయటపడటంతో వెంట తీసుకెళ్లిన కత్తితో రూపారెడ్డిని పొడిచి హత్య చేశాడు. అనంతరం ఇంట్లో ఉన్న రూ.2.20లక్షలు తీసుకుని బయట ఉన్న మరో విద్యార్థికి రూ.40వేలు ఇచ్చాడు. ఇద్దరు విద్యార్థులు చోరీలు చేస్తూ జల్సాలకు అలవాటు పడినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. విచారణ సమయంలో విద్యార్థి జేబులో ఉన్న రూ.1.60లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు రక్తపు మరక ఉండటాన్ని గుర్తించారు. రక్తపు మరకలపై ప్రశ్నించడంతో విద్యార్థులు నిజం అంగీకరించారు.

# డ్రగ్స్ రాకెట్ ముఠా గుట్టురట్టు

హైదరాబాద్,ఆగస్ట్19 : హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి పీఎస్ పరిధిలో ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేసినట్లు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ముగ్గురు ప్రధాన డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసి వారి వద్ద కొనుగోలు చేస్తున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. నిందితుల నుంచి రూ.16.40 లక్షల విలువైన 95.41 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్ గంజాయితో పాటు 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్‌డమ్ పబ్ రోడ్డు వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్న యశ్వంత్ సాయి షణ్ముఖ్ అనే పెడ్లర్‌ను అదుపులోకి తీసుకున్నాం. విచారించగా డ్రగ్స్ మూలాలు బెంగళూరు, కేరళలో ఉన్నట్లు వెల్లడైంది. వెంటనే మా ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈనెల 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహమ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను అరెస్ట్ చేశాం. విచారణలో ఓ నైజీరియన్ నుంచి డ్రగ్స్ తెచ్చినట్లు అతడు తెలిపాడు. బెంగళూరులో నవీన అనే మహిళా పెడ్లర్‌ను పోలీసులు అరెస్ట్ చేశాం. ఆమె ఇంట్లో సోదాలు నిర్వహించి భారీగా మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నాం. నిందితురాలిని విచారించగా.. కేరళలో ఉండే తన స్నేహితుడు అనేశ్వర్ ద్వారా డ్రగ్స్ సేకరించి ఇక్కడ విక్రయిస్తున్నట్లు అంగీకరించింది.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించార. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. లాగే బిహార్‌లోని ముజఫర్‌పూర్- సీతామర్హి- సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

# టేబుల్‌పై డీఎంకె అవినీతి పైల్స్

తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# సినిమా టిక్కెట్లపై ప్రభుత్వం కీలక ఆదేశాలు

ప్రతి థియేటర్‌లో 25 శాతం నాన్-ప్రీమియం సీట్లు ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉదయం 8 నుంచి రాత్రి ఒంటిగంట వరకు 5 షోలకు అనుమతి ఇచ్చింది. చిన్న సినిమాలకు ప్రతి రోజు ఒక షో తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. రూ.100 కోట్లు పైబడిన సినిమాలకు ప్రభుత్వం సూపర్ హై బడ్జెట్ హోదా కల్పించింది. తొలి 10 రోజులు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం కల్పించింది. టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత శాతాన్ని కార్మికుల సంక్షేమ నిధికి విరాళంగా ఇవ్వాలని షరతు పెట్టింది. కార్మికుల సంక్షేమ నిధికి రూ.కోటి వరకు విరాళం తప్పనిసరి చేసింది.

# ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృథా

తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# అర్హులు ఓటరు జాబితాలో.. అనర్హులు జాబితా బయట

క్లెయిమ్స్, అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణలు చేపట్టాలని తెలిపారు. ౦౼ఆఅ జాబితాలోని కేసులను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు వారికి వివరించారు ఫారం 6, 6ఎ, 7, 8పై ÷-లెకియిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చెయ్యాలన్నారు. ఓటర్లకు నోటీసుల వివరాలు బీఎల్వోలు స్పష్టంగా చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నో- మ్యాపింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.



# కల్వచర్ల గ్రామం వేగంగా అభివృద్ధికీ వసతుల కొరత

### -కల్వచర్ల గ్రామ సమగ్ర అభివృద్ధికి సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మంత్రులకు వినతి





రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):- పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం, కల్వచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈరోజు రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని, అలాగే రోడ్లు ఒ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ప్రత్యేకంగా కలిసి వివిధ అంశాలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కల్వచర్ల గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఇంకా అనేక ప్రాథమిక వసతుల కొరత ఉందని తెలిపారు. గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కల్వచర్ల గ్రామంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో అంతర్గత రోడ్ల అవసరం అత్యంత ఆవశ్యకంగా మారింది. ప్రస్తుతం అనేక వీధుల్లో రోడ్లు లేకపోవడం వలన ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీరు నిలిచి విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి గ్రామంలోని వివిధ వీధుల్లో సుమారు 5000 మీటర్ల పొడవున సిసి రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబు ని కోరారు. కల్వచర్ల గ్రామ పంచాయతీ గుండా వెళ్లే ఆర్ ఒబీ జాతీయ రహదారి వెడల్పు పనులు గత కొంత కాలంగా సగంలోనే నిలిచిపోయాయి. దీనివలన రోడ్డు అస్తవ్యస్తంగా ఉండి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇటీవలి కాలంలో గత రెండు నెలల వ్యవధిలో ఈ ప్రాంతంలో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగి ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాలను నివారించడానికి రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించి మరియు రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరగకుండా తగిన వీధి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని సర్పంచ్ కోరారు. కల్వచర్ల గ్రామం మెయిన్ రోడ్డుపై ఉండటం వలన రోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వృద్ధులు బస్సుల కోసం వేచి ఉంటున్నారు. కానీ ఇక్కడ ఎలాంటి బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండ, వర్షం, చలిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల సౌకర్యార్థం ఆర్ అండ్ బీ మెయిన్ రోడ్డుపై కల్వచర్ల గ్రామం వద్ద రాకపోకలకు అనుగుణంగా రెండు వైపులా ఆధునిక బస్ షెల్టర్లను నిర్మించి ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు.కల్వచర్ల గ్రామానికి సమీపంలోని రత్నపూర్ వద్ద భారీ స్థాయిలో కోకాకోలా కంపెనీ ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కాబోతున్నాయి. ఈ ప్రాజెక్టుల వలన ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అందువలన ఆ కంపెనీలు, పరిశ్రమల్లో స్థానిక కల్వచర్ల గ్రామ యువతకు, ముఖ్యంగా డిగ్రీ ఇతర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ని కోరారు. సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి చివరగా మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన రోడ్లు, సురక్షిత ప్రయాణం, యువతకు ఉపాధి కల్పిస్తేనే గ్రామం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో మా వినతులపై సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేస్తారని ఆశిస్తున్నాము అని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత జె.నర్సయ్యకు ఘన సన్మానం

### - అడిషనల్ డీసీపీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రదేశ్ గంగపుత్ర సంఘం ప్రతినిధులు




హైదరాబాద్, ఆగస్ట్ 19 : రాష్ట్రపతి అవార్డు గ్రహీత, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏడీసీపీ) జె.నర్సయ్యను ప్రదేశ్ గంగపుత్ర సంఘం ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీ గడప శ్రీహరి మాట్లాడుతూ సమాజ సేవలో నిస్వార్థ కృషి చేసి, ఉన్నత స్థాయికి ఎదిగి ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డును దక్కించుకున్న నర్సయ్య గంగపుత్ర సమాజానికే గర్వకారణమని కొనియాడారు. అనంతరం సంఘం తరఫున ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గుడబోయిన శివరత్నం, ట్రెజరర్ గరిగబోయిన మల్లేష్, కార్యవర్గ సభ్యులు రాస్కస్ భగవాన్, అంబటి సుధాకర్, డి.టి.సత్యనారాయణ, మల్లేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డులో విజిలెన్స్ తనిఖీలు

హైదరాబాద్,ఆగస్ట్19 : నాంపల్లిలోని తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు జరిగాయి. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తనిఖీలు కొనసాగిస్తోంది. 2019 ఇంటర్ ఫలితాల వ్యవహారంలో గ్లోబరీనా సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్కుల్లో తప్పులు దొర్లడంతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రంగంలోకి దిగింది. ఇంటర్ బోర్డు మాజీ కార్యదర్శి అశోక్‌ను విజిలెన్స్ అధికారులు విచారిస్తున్నారు.

## లోక్‌సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

### అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు
### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట19 : లోక్‌సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకేసు

### పాఠశాల విద్యార్థులే హంతకులుగా నిర్ధారణ

నల్గొండ,ఆగస్ట19 : కొండమల్లెపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ కె. రూపారెడ్డి హత్య ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11న జరిగిన ఈ హత్య కేసుకు సంబంధించి పోలీసులు మిస్టరీని ఛేదించారని సమాచారం. ఈ దారుణానికి పాల్పడింది అదే పాఠశాలలో చదివిన వంశీ, అనిల్ అనే విద్యార్థులే అని విచారణలో తేలినట్లు సమాచారం. డబ్బుల కోసం ఆశపడే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. హత్య అనంతరం నిందితులు గోవాకు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన ఈ కేసులో విద్యార్థుల ప్రమేయం ఉండటం స్థానికంగా కలిగించింది. సుమారు 80 మందిని విచారించిన అనంతరం ఆ విద్యార్థులే ఈ దారుణానికి పాల్పడ్డారని గుర్తించినట్లు సమాచారం. రూపారెడ్డి హత్య అనంతరం ఆ విద్యార్థులు సుమారు రూ.4 లక్షల నగదు చోరీ చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఆగస్ట19 : భారత్‌లో ఈ వారం మొదటి నుంచీ బంగారం ధరలు ప్రతి రోజూ ఓ మోస్తరు స్థాయిలో పెరుగుతూనే ఉన్నాయి. యూఎస్ ఫెడ్ ప్రామాణిక వడ్డీ రేటు పెరగదన్న అంచనాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడి వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (ఆగస్టు 19) ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,900గా ఉంది.

## ఫిలిప్పీన్స్‌లో ఎన్నారై అడ్వైజరీ కమిటీ పర్యటన

### మనీలాలో కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ అధికారులతోనూ భేటీ
### గల్ఫ్ కార్మికుల కోసం మెరుగైన వలస విధానాల కోసం కృషి
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు19 : తెలంగాణ రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం వలస వెళ్లిన సుమారు 15 లక్షల మంది కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన వలస విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ బృందం సభ్యులు బుధవారం ఫిలిప్పిన్స్ దేశ రాజధాని మనీలాలోని ఇండియన్ ఎంబసీని సందర్శించారు. తర్వాత మనీలాలోని కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ ఉన్నతాధికారులతోనూ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ వలస విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఫిలిప్పీన్స్ దేశ వలస విధానాన్ని ఆ దేశ ఉన్నత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ వలస విధానాన్ని అమలు చేస్తున్న ఫిలిప్పీన్స్ దేశంలో అమలులో ఉన్న విధి విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి ఇదే తరహా మెరుగైన వలస విధానాన్ని గల్ఫ్ కార్మికుల కోసం అమలు చేసేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వెల్లడించారు. మనీలాలో ఉన్న ఇండియన్ ఎంబసీ అంబసడర్ హర్ష కుమార్ జైన్, ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్ లతో వలస కార్మికుల విధానాల అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. గల్ఫ్ కార్మికులను సంక్షేమం కోసం ఫిలిప్పీన్స్ తరహా విధానాలను అమలు చేస్తామన్నరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఎన్నారై అడ్వైజరి కమిటీ ఫిలిప్పీన్స్ దేశంలో పర్యటిస్తోంది. ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, శ్రీనివాస్ జునుగురు, లైజన్ ఆఫీసర్ ఆది కార్తీక్, తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

### ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

ఖమ్మం,ఆగస్టు19 : గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నాను. రూ. 61.76 కోట్లతో ప్లలెగూడెంలో సీసీ, బీటీ రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31వ తేదీలోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## పార్టీ లైన్ దాటిన కొండా సుస్మిత

### సిఎం రేవంత్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు
### సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ

హైదరాబాద్,ఆగస్ట్19 : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత వ్యవహారంపై తెలంగాణ పీసీసీ అగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని ఆ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంకో వైపు ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరిన విషయం విదితమే. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.

## సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం -

### ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం

నిజామాబాద్, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

## నాంపల్లి ఫోక్సో కోర్టు సంచలన తీర్పు

### బాలికలను వ్యభిచార రొంపిలోకి దింపడంపై శిక్ష
### ముగ్గురికి 14 ఏళ్ల జైలు...14మందికి పదేళ్ల కారాగారం

హైదరాబాద్,ఆగస్ట19 : నాంపల్లి పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మైనర్లను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ముఠాకు చెందిన 33 మందిని దోషులుగా నిర్ధారించి, శిక్షలను ఖరారు చేసింది. 2015లో సీఐడీ నమోదు చేసిన పోక్సో కేసులో నాంపల్లి పోక్సో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది బాలికలను ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. బాలికలను ప్రలోభాలకు గురిచేసి, వ్యభిచారంలోకి దించినట్లు తేలింది. ప్రాసిక్యూషన్ ఆరోపణలను కోర్టు విచారణలో పరిశీలించింది. సుదీర్ఘకాలం కొనసాగిన ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం న్యాయస్థానం దోషులకు శిక్షలు విధించింది. తీర్పులో భాగంగా ఐదుగురు దోషులకు జీవిత ఖైదు విధించగా, మరో ముగ్గురికి 14 ఏళ్ల జైలు శిక్ష, 14 మందికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. మిగిలిన దోషులకు కూడా కేసులో వారి పాత్రను బట్టి న్యాయస్థానం శిక్షలు ఖరారు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ కేసులో బాధితులైన తొమ్మిది మంది బాలికలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడిన ముఠాపై కఠినంగా వ్యవహరించిన నాంపల్లి పోక్సో కోర్టు తీర్పు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## మహాబలిపురంలో దక్షిణాది రాష్ట్రాల సిఎంల భేటీ

### అమిత్ అధ్యక్షతన భేటీకి సిఎం చంద్రబాబు హాజరు

చెన్నై,ఆగస్ట19 : తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన గురువారం దక్షిణ ప్రాంతీయ మండలి 31వ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఆరుగురు ముఖ్యమంత్రులు హాజరవుతారు. ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ఏపీ ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన ప్రస్తావించనున్నారు. ఆ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టం అమలుపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాల పరిష్కారానికి కేంద్రం చొరవ తీసుకోవాలని కోరనున్నారు. షెడ్యూల్ 9,10 సంస్థల విభజనపై కేంద్రం దృష్టికి ఆయన తీసుకెళ్లనున్నారు. ఆస్తులు, అప్పుల పంపకం, పెండింగ్‌లోని ఆర్థిక అంశాల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. అలాగే రెవెన్యూ గ్యాప్, పన్ను సంబంధిత అంశాలను కూడా ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. దుగరాజుపట్నం పోర్టు అంశాన్ని కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్రాన్ని ఆయన కోరనున్నారు. రైల్వే కనెక్టివిటీ, విమానాశ్రయాల అభివృద్ధిపై చర్చించనున్నారు. పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కేంద్ర సహకారం ఆయన కోరనున్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అంశాన్ని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు అందిస్తున్న సహకారానికిగాను కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలపనున్నారు. మిగిలిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయడంతోపాటు నిధులు సమకూర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నారు.

## జల్సాల అలవాటుతో ప్రిన్సిపల్ ఇంట్లో దొంగతనం ప్లాన్

### రూపారెడ్డి గుర్తు పట్టడంతో కత్తితో పొడిచి హత్య
### డబ్బు, సెఫ్‌పోన్ తీసుకుని పరార్
### వివిధ కోణాల్లో పరిశీలించి ఇద్దరు విద్యార్థుల పట్టివేత
### హత్యకేసును వివరించిన ఎస్పీ శరత్ చంద్ర

నల్గొండ,ఆగస్ట19 : సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కీలక విషయాలు వెల్లడించారు. జల్సాలకు అలవాటుపడిన ఇద్దరు విద్యార్థులు చేసిన ఘాతుకమని వెలిపారు. ఆ ఇద్దరు ప్రిన్సిపల్ ఇంటికి దొంగతానికి వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో గోడదూకి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడిన విద్యార్థిని రూపారెడ్డి గుర్తించడంతో తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఆమెను హత్య చేశాడన్నారు. స్కూల్ ఫీజుల వసూళ్లు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ ఇంట్లో డబ్బు ఉంటుందని భావించి ఐదు రోజుల ముందు నుంచే చోరీకి ప్లాన్ చేశారన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. రూపారెడ్డి హత్య కేసుపై ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టాం. దీని వెనుక పాత నేరస్థులు, సైకోలు ఉన్నారేమోనని విచారించాం. ఆ ప్రాంతంలోని సుమారు 70 సీసీ కెమెరాలను పరిశీలించాం. వాటి ఆధారంగానే పారిపోతున్న నిందితులను గుర్తించాం. రూపారెడ్డి చివరిసారిగా ఆమె పిన్నితో మాట్లాడుతూ బాబు అనే పదం వాడారు. దీంతో ఆ దిశగా దర్యాప్తు చేపట్టాం. ఎవరితో ఆమె అలా మాట్లాడారనే విషయంపై ముందుకెళ్లాం. స్కూల్‌లో పిల్లలను కూడా అలా అంటారేమోనని అక్కడ విచారించాం. ప్రిన్సిపల్ హత్య తర్వాత నాలుగురోజులు ఆ స్కూల్‌కు సెలవులు ఇచ్చారు. రీఓపెన్ తర్వాత గైర్హాజరైన 13 మంది విద్యార్థుల గురించి ఆరా తీశాం. వారిలో ఐదుగురు పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. అందులో ఇద్దరు రెండు మూడు రోజుల నుంచి డబ్బు ఖర్చు చేస్తూ జల్సాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించాం. నిందితుల్లో ఒకరి వద్ద రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్ ఉన్నట్లు గుర్తించాం. నగదు ఎక్కడిదని ప్రశ్నించగా తల్లిదండ్రులు ఇచ్చినట్లు చెప్పాడు. ఆ నోట్లపై రక్తపు మరకలు ఉన్నాయి. వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తే మనిషి రక్తంగా తేలింది. రూపారెడ్డి నిందితుల్లో ఒకడు అదే స్కూల్ హాస్టల్‌లో ఉండేవాడు. గతంలో అతడి బ్యాగ్‌లో కొంత డబ్బు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి, టీచర్లు మందలించి డేస్కాలర్‌గా మార్చారు. ఆ సమయంలో తల్లిదండ్రుల ముందు అతడిని మందలించారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్నాడు. నిందితుడికి ఆల్కహాల్ అలవాటు, బైక్‌లపై మోజు ఉంది. నెల క్రితం గోవా టూర్‌కి వెళ్లాడు. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఆశతో ఐదురోజుల ముందు నుంచే రూపారెడ్డి ఇంట్లో దొంగతనానికి ప్లాన్ వేసుకున్నారని ఎస్పీ3 వివరించారురు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఏ సమయంలో చోరీ వెళ్లాలనే విషయాలపై చర్చించుకున్నారు. ఈనెల 11న స్కూల్ నుంచి వచ్చిన తర్వాత నిందితులు ఇద్దరూ కలిసి ప్రిన్సిపల్ ఇంటికి వెళ్లారు. అందులో ఒకరు మాస్క్ పెట్టుకుని గోడదూకి లోపలికి వెళ్లాడు. ఈ క్రమంలో మాస్క్ ఊడిపోవడం, ప్రిన్సిపల్ గుర్తుపట్టడంతో ఆమెను హత్య చేశాడు. 27 సార్లు కత్తితో పొడిచాడు. ఆ సమయంలో ఆమె ఫోన్ కిందపడటంతో దాన్ని తీసుకెళ్లిపోయారు. నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదుతో పాటు ఐఫోన్, రూపారెడ్డి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నాం. నిందితులు మైనర్లు అయినందున వారిని జువైనల్ జస్టిస్ బోర్డుకు పంపిస్తాం అని ఎస్పీ వివరించారు.

# సంపాదకీయం

## సవాళ్లను స్వీకరిస్తేనే ప్రజలు ఆదరిస్తారు !

సవాళ్లను స్వీకరించకుండా..సమస్యలను పరిష్కరించకుండా ఎల్లకాలం పాలన సాగించడం సాధ్యం కాదు. ముఖ్యంగా ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకపోతే ప్రజలు నిరంతరాయంగా ఓటేస్తారని అనుకోవడం కూడా పొరపాటే. ఈ దేశంలో మహామహులను ఓడించిన చరిత్ర ఉంది. భారతీయ జనతాపార్టీ కూడా ఇప్పుడు అదే కోవలోకి వస్తుంది. ఇటీవల ఎర్రకోట మీదుగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రస్తావించారు. దీనిపై ఎప్పుడో పార్లమెంట్ ఆమోదించినా, మళ్లీ ప్రధాని పదేపదే అదే విషయం ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడున్న 542 లోక్‌సభ సీట్లకు మహిళా రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. ఎందుకంటే ఒకే సమస్యలను పదేపదే ఎత్తి చూపడం ద్వారా ప్రజల్లో కూడా విసుగు తెప్పిస్తుంది. ఇకపోతే డీలిమిటేషన్ కూడా రాజకీయ లబ్దికోసమే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఈ క్రమంలో ఈ రెండు విషయాల్లో మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో గట్టెక్కించాలనుకున్న మోడీ ద్వయం వ్యూహం బెడిసి కొట్టిందనే చెప్పాలి. ఈ క్రమంలో త్వరలోనే యూపి, పంజాబ్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇందుకోసమేనా అన్నట్లుగా బిజెపి కూడా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించు కుంది. కొత్తగా కొందరిని పార్టీలోకి తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం ద్వారా ముందుకు సాగాలని బిజెపి చూస్తోందనడానికి ఈ కూర్పు నిదర్శనంగా చూడాలి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. అయితే ఇది చెప్పుకోదగ్గ రీతిలో లేదు. ఎందుకంటే ప్రజలు ఆశిస్తున్నది ఇది కాదు. వారు కోరుకుంటున్నది ఇలాంటి మార్పులు కావు. సమాజంలో వస్తున్న మార్పులపై స్పందించాల్సిన అవసరం ఉంది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత, విద్యార్థుల్లో ఆలోచనలు మారుతున్నాయి. జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలన్న ఆలోచనలకు అనుగుణంగా బిజెపిలో మార్పు కనిపించడం లేదు. పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం గురించి చర్చించడం లేదని అనిపిస్తోంది. ఎందుకంటే యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో అనేకానేక సంస్కరణలు తీసుకుని వచ్చింది. మౌళికరంగంలో అనేక మార్పులు తెచ్చింది. దేశంలో అభివృద్ధిని పరుగులు పెట్టించింది. రోడ్డు, రైల్వే రంగాల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. ఎన్నడూ ఊహించని విధంగా పురోభివృద్ధి కనిపిస్తోంది. అయితే విమానయానరంగం అందనంత ఎత్తులో ఉంది. తిరుపతికి వెళ్లాలంటే భయపడే స్థితలో విమాన టిక్కెట్ రేట్లు పెరిగాయి. విమయానయాన రంగాన్ని ప్రజలకు చేరువ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇక అన్నింటికి మించి విద్యా,వైద్యరంగాలు నీరుగారి పోతున్నాయి. చదువుల, వైద్యం ప్రజలు భరించలేనంత భారంగా మారాయి. వీటిపై కేంద్రం దృష్టి పెట్టడం లేదు. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలి. అలాకాకుండా అభిజిత్ దీప్కేకు ఆప్‌తో సంబంధాలు ఉన్నాయని వాదించడం సరికాదు. యువతలో వచ్చిన ఆందోళనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఏమి కోరుకుంటున్నారో అధ్యయనం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నదన్నదే ముఖ్యం. కమలం పార్టీ బాగా విస్తరించిందని, తన కాళ్లమీద తాను నిలబడిందని, ప్రపంచంలో ఎవ్వరికీ లేని కార్యకర్తల బలం ఉందని విర్రవీగితే....ప్రజలు ఊదితే వచ్చే గాలిలో కొట్టుకు పోగలరు. పార్టీ వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ నిజానికి పటిష్టంగానే ఉందని ఒప్పుకోక తప్పదు. ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచుకోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది. అయినా 2024 ఎన్నికల్లో కేవలం 240 సీట్లు మాత్రమే సాధించింది. దీంతో ఎన్‌డిఎ బలంతో మళ్లీ పగ్గాలు చేపట్టింది. నిజానికి ఇదే ఓ హెచ్చరికగా బిజెపి తీసుకోవాలి. అలా కాకుండా ప్రత్యర్థులను బలహీనపరిచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. చివరకు బెంగాల్‌ను సైతం వశపరచుకుంది. తిరుగులేని శక్తిగా ఎదిగిన తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నించగల శక్తి పార్టీలో ఎవ్వరికీ లేకుండా పోయింది. మద్దతు ఇస్తున్న పార్టీల్లో టిడిపి సైతం ఎదిరించే స్థితిలో లేదు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల నిరసన ఈ పరిణామాలపై ఆత్మావలోకనం చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం. దశాబ్ద కాలానికి పైగా మోదీ ఒక రాజకీయ భావజాలాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పుడు కొంచెం దానినుంచి బయటకు వచ్చి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ అధ్యక్షుడితో సహా అన్ని నియామకాల విషయంలో మోడీ ద్వయం పెత్తనమే సాగుతోంది. ఇప్పుడు కొత్త కార్యవర్గ కూర్పులోనూ అదే కనిపిస్తోంది. అయితే ఇది చాలదని గుర్తించాలి. ప్రజలకు మంచి చేసుకోవడానికి ఇంకా మంచిపనులు అనేక చేయాలి. ధరలను అదుపు చేయడం మొదలు, నిరుద్యోగ యువతను ఉపాధి, ఉద్యోగాల బాట పట్టించడం ముఖ్యం.

# ఈ అర్థరహిత యుద్ధం ఆగదా?



అమెరికా–ఇరాన్ మధ్య ఇప్పట్లో యుద్ధం ఆగేలా లేదు. గత జూన్‌లో కుదిరిన మధ్యంతర శాంతి ఒప్పందం గడువు సోమవారంతో ముగిసింది. ఈ ఒప్పందం ప్రకారం హర్మూజ్ జలసంధిని తిరిగి ప్రారంభించాల్సి ఉంది. 60 రోజుల పాటు సైనిక చర్యలను నిలిపివేయాల్సి ఉంది. కానీ ఇవేవీ జరగలేదు. సరికదా అటుఇటు పరస్పర దాడులు సాగుతూనే ఉన్నాయి. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై కూడా ఇరాన్ దాడులు ఆపడం లేదు. మంగళవారం ఓ వాణిజ్య నౌకపై గుర్తు తెలియని డ్రోన్ దాడి జరగడంతో ఒకరు మృతి చెందారు. ఇలాంటి పరిస్థితుల్లో హర్మూజ్ జలసంధి తమ స్వాధీనంలోకి వస్తుందని ట్రంప్ బెదిరిస్తున్నా ఇరాన్ ఏమాత్రం భయపడడం లేదు. ఎప్పటికైనా హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం తమదేనని ప్రకటిస్తోంది. దీనికి తోడు హర్మూజ్ జలసంధి మీదుగా నౌకాయానం ప్రణాళికలపై ఒమన్‌తో ఇరాన్ ఒప్పందం కుదుర్చుకోవడం ట్రంప్‌కు మింగుడుపడడం లేదు. హర్మూజ్ వ్యవహారంలో ఒమన్ జోక్యం చేసుకుంటే తాము బాంబు దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై యుద్ధానికి మిత్రదేశాలు జపాన్, ఫ్రాన్స్, బ్రిటన్ తదితర దేశాలు ట్రంప్‌కు కలిసి రావడం లేదు. టెక్ ట్రెండ్స్ తాజాగా దక్షిణ కొరియా కూడా ట్రంప్ ప్రతిపాదనకు దూరం కావడంతో ఉత్తర కొరియాతో సయోధ్యకు ముందడుగు వేస్తున్నారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తనకు మంచి మిత్రుడయ్యాడని పొగడ్తలతో ట్రంప్ ముంచెత్తుతున్నారు. దక్షిణ కొరియాతో తలపెట్టిన సంయుక్త విన్యాసాల్లో పాల్గొనే అమెరికా సైనిక బలగాల సంఖ్యను ట్రంప్ సగానికి సగం తగ్గించేశారు. అందుచేత ట్రంప్ ఎప్పుడు, ఎవరిని అక్కున చేర్చుకుంటారో ఎవరిని దూరం చేస్తారో తెలియడం లేదు. ఈ నేపథ్యంలో అణ్వాయుధాల నియంత్రణ పేరుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై అణుదాడులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.అగ్రరాజ్యం అణుదాడులను ప్రారంభిస్తే ప్రపంచం మొత్తం రణరంగంగా మారిపోవడమే కాదు, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఇదిలా ఉండగా ట్రంప్ రణదాహానికి స్వంత అమెరికాలోనే తీవ్ర వ్యతిరేకత ఎక్కువవుతోంది. ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధంగా సాగర జలాల్లో తిష్టవేసిన నౌకాదళం తీవ్ర నిరాశా నిస్పృహల్లో మునిగి తేలుతోంది. ఈ విషయంలో అమెరికా ఎదుర్కొంటున్న సవాళ్లు కేవలం సైనిక సరఫరాలు, లాజిస్టిక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. అమెరికా నావికాదళం ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో అబ్రహం లింకల్న్ విమాన వాహక నౌకపై నెలకొన్న పరిస్థితులు బయటపెడుతున్నాయి. దాదాపు తొమ్మిది నెలలుగా సముద్రం లోనే మనుగడ సాగిస్తున్న ఈ యుద్ధ నౌకలో నావికులు మానసికంగా, భౌతికంగా తీవ్ర క్షోభను అనుభవిస్తున్నారు. ఈ నౌకలో సుమారు 5000 మంది నావికా సిబ్బంది ఉన్నారు. కొన్ని నెలలుగా తమ స్వంత నౌకాశ్రయానికి వెళ్లే అవకాశం లేక, కుటుంబాలకు దూరంగా జలదిగ్బంధంలో చిక్కుకోవడం, నిత్యావసరాల కొరత, తాగునీరు, పారిశుద్ధం సమస్యలు, నిరంతర యుద్ధ కార్యకలాపాలు వీరి మనోనిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. వీరి మానసిక ఆరోగ్య సమస్యలు తీవ్ర రూపం దాల్చినట్టు, కొంతమంది నావికులు ఆత్మహత్యకు యత్నించినట్టు కొన్ని నివేదికలు వెల్లడించాయి. అయితే ట్రంప్ ప్రభుత్వం మాత్రం ఇవేవీ పట్టించుకోవడం లేదు. నౌకాదళ నాయకత్వ సిబ్బంది సహనాన్ని ప్రశంసిస్తోంది. వారికి మానసిక ఆరోగ్య సహాయం అందిస్తున్నామని చెబుతోంది. వీరి సమస్యలను తక్కువ చేసి సైనిక నాయకత్వం చూపిస్తోందని నావికుల కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. నౌకలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సైనిక నాయకత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వియత్నాంతో అమెరికా యుద్ధం సాగించినప్పుడు 326 రోజుల పాటు సాగిన మిషన్ అత్యంత సుదీర్ఘమైన రికార్డును నెలకొల్పింది. అదే రీతిలో అబ్రహం లింకల్న్ నౌక నిరంతరం ఉంటున్నట్టు రికార్డులు చెబుతున్నాయి. ఇరాన్‌పై తలపెట్టిన యుద్ధాన్ని ఏ విధమైన స్పష్టత లేకుండా ఎప్పటికప్పుడు లక్షాలను మార్చుకుంటూ ట్రంప్ ప్రభుత్వం ఎలా కొనసాగిస్తోందో చెప్పడానికి లింకల్న్ నౌకే సాక్షం. ఈ నరకయాతన భరించలేక ఇటీవల ఈ నౌకకు చెందిన ఇద్దరు నావికులు సముద్రం లోకి దూకి ప్రాణాలు కోల్పోయారు. ట్రంప్‌కు చీమకుట్టినట్టయినా అనిపించడం లేదు. వియత్నాం యుద్ధ సమయంలో అమెరికాలో భారీ ఎత్తున యుద్ధ వ్యతిరేక ప్రజా ఉద్యమాలు చెలరేగాయి. చివరకు అమెరికా ప్రభుత్వం ఆ యుద్ధంనుంచి వైదొలగక తప్పలేదు. ఈ అనుభవాలను ట్రంప్ పాలక వర్గం ఇంకా నేర్చుకోవడం లేదు. ఈ హైపర్ కనెక్టెడ్ ప్రపంచంలో అధికారంలో ఉన్న పెద్దలు ప్రజల కళ్లకు గంతలు కట్టడానికి ప్రయత్నిస్తున్నా అది రానురాను కష్టంగా పరిణమిస్తోంది. ఇరాన్ యుద్ధం తో ట్రంప్ ప్రజాదరణ బాగా తగ్గిపోయింది. రష్యాలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై అంతులేని యుద్ధాన్ని సాగించడం రష్యాలోని ప్రజల్లో చాలావరకు అసంతృప్తి కనిపిస్తోంది. రష్యాలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏకైక యుద్ధ వ్యతిరేక పార్టీ అయిన 'యాబ్లోకో'ను రష్యా ప్రభుత్వం నిషేధించింది. ఒక పార్టీని నిషేధించినంత మాత్రాన ప్రజా వ్యతిరేక ఉప్పెనను అడ్డుకోవడం సాధ్యమవు తుందా? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇలాంటి ఫాసిస్టు చర్యలతో రణ పిపాసిగా చెలరేగుతున్నారు. ఇలాంటి అర్థరహిత యుద్ధాల్లో నిరంతరం యువకులు ప్రాణాలు కోల్పోతుంటే అధికారంలో ఉన్న పెద్దలు తమ విధానాలను పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవలసి ఉంటుంది. లేకపోతే అదే నియంతృత్వ, దురహంకారం అగ్రరాజ్యానికే తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెట్టవచ్చు.

## టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బిఆర్ఎస్ పిలుపు

### హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్‌ల హౌజ్ అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్19 : మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ సందర్శనకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా నగరం నలువైపులా 'టిమ్స్' పేరుతో సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను పరుగులు పెట్టించారు. అసెంబ్లీ ఎన్నికల సమయానికి అంటే ఏడాది కాలంలోనే అన్ని దవాఖానల నిర్మాణ పనులు 60 శాతానికిపైగా పూర్తయ్యాయి. గత సంవత్సరమే మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానలు అందుబాటులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం సనత్‌నగర్ టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కల్పించకుండానే హడావుడిగా ప్రారంభోత్సం చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్ రావు హాస్పిటల్ సందర్శనకు వెళు తుండటంతో పోలీసులు అడ్డుకున్నారు. నత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది. అలాగే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్టలు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఇరాన్ క్షిపణి దాడులపై అరబ్ ఆగ్రహం

### ఇరాన్‌తో వాణిజ్య బంధాన్ని తెంచుకుంటున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ : ఇరాన్‌తో అన్ని వాణిజ్య, ఆర్థిక లావాదేవీలను నిలిపివేసినట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రకటించింది. ఇరాన్ క్షిపణి దాడుల నేపథ్యంలో యూఏఈ ఈ చర్య తీసుకుంది. ప్రాంతీయ ఉద్రిక్తతల దృష్ట్యా... ఇరాన్‌తో అన్ని వాణిజ్య, వ్యాపార వ్యవహారాలు, ఆర్థిక లావాదేవీలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేశామని యూఏఈ విదేశాంగ మంత్రిత్వ శాఖ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ అఫ్రా అల్ హమెలీ తెలిపారు. మరో క్షిపణి ముప్పు గురించి దేశ ప్రజల్ని హెచ్చరిస్తూ ఫోన్ అలర్ట్ జారీ చేసిన దాదాపు రెండు గంటల తర్వాత యూఏఈ ఈ ప్రకటన చేసింది. 'ప్రస్తుత పరిస్థితి, క్షిపణి ముప్పు కారణంగా, వెంటనే ప్రజలు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని యూఏఈ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ సదరు ఫోన్ అలర్ట్‌లో పేర్కొంది. అయితే, ఆ అలర్ట్‌ను కొద్దిసేపటికే ఉపసంహరించారు. ఫిబ్రవరి 28న పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి, ఇరాన్ దాడుల తీవ్రతను యూఏఈ ఎక్కువగా ఎదుర్కొంది. ఈ ప్రాంతంలోని మరే ఇతర దేశం కంటే ఎక్కువగా, దాదాపు 3,000 క్షిపణులు, డ్రోన్‌లు ఆ దేశంపై ఇరాన్ ప్రయోగించింది. గల్ఫ్‌లోని నౌకా రవాణాపై ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆరోపించగా, ఈ ఆరోపణను ఇరాన్ ఖండించింది. ఇరాన్ తమ దేశం వైపు క్షిపణిని ప్రయోగించిందన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ ఖండించారు. ఈ వాదన ప్రాంతీయ విశ్వాసానికి, భద్రతా ప్రయత్నాలకు హానికరమని ఆయన పేర్కొన్నారు.


## కశ్మీర్‌లోకి 10వేల మంది ఉగ్రవాదుల తరలింపు

### నసీర్ మాద్నీ సంచలన వ్యాఖ్యలు

లాహోర్ : పాక్ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఓ మతబోధకుడు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని బహావల్‌నగర్‌లో ఆగస్టు 14న జరిగిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన నసీర్ మాద్నీ కశ్మీర్ గురించి పలు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఉగ్రసంస్థ ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్ కశ్మీర్‌లోకి 10 వేల మంది ఉగ్రవాదులను పంపించినట్టు చెప్పాడు. దీంతో, కశ్మీర్‌లో ఉగ్ర నెట్‌వర్క్ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం అవుతోంది. హాఫీజ్ సయీద్ సారథ్యంలోని లష్కరే తొయిబా భారత్‌లో అనేక దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి హాఫీజ్‌పై పలు కేసులు నమోదయ్యాయి. 26/11 దాడుల్లో మంది పాక్ ఉగ్రవాదులు సముద్రమార్గంలో ముంబైలోకి ప్రవేశించి నాలుగు రోజుల పాటు మారణ హోమం సృష్టించారు. ఈ ఉగ్రవాద దాడిలో 166 మంది మరణించగా 300 మంది గాయపడ్డారు. ఇక గతేడాది పహల్గాం దాడిలో 26 మంది సాధారణ పౌరులు కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి జమ్మూలోని కోర్టు హాఫీజ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి, అమెరికా కూడా ఎల్‌ఈటీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి.

## సాయం చేయడం ఆదృష్టం !

తిరుమల : ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు– హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!



ఆధ్యాత్మికం

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

**● బీరంగూడ సాయికృపా కాలనీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పర్యటన ● అసంపూర్తి కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం ● నూతన సీసీ రోడ్లు, యూజీడీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన**

**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)అమీన్ పూర్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రధాన లక్ష్యమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ సాయికృపా కాలనీలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో నేరుగా సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. కాలనీలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. కల్వర్టు నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలనీలో నూతన సీసీ రోడ్లు, యూజీడీ వ్యవస్థల నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కాలనీలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను సైతం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, స్థానిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు



తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, సీనియర్ నాయకులు జగదీష్, గోపాల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

**● రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి సాగాలి ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** నగర అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు తీసుకెళ్లాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. పార్టీలకు తావు లేకుండా కేవలం నగర అభివృద్ధి ఒక్కటే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ కపుల్ దేశాయ్ మరియు ఇంజనీర్ అధికారులతో కలిసి నగర అభివృద్ధిపై ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం నెలకొన్న వివిధ ప్రజా సమస్యలపై చర్చించి, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. పారిశుద్ధ్యం, విద్యుత్ నిర్వహణ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎక్కడా లోపించకుండా ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ సదుపాయాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా అప్రమత్తం కావాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. విలీన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ : నగరంలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు




కల్పించాలని చొరవ చూపాలని చెప్పారు. నిధుల సమాన పంపిణీ: స్మార్ట్ సిటీ, యూడీఐఎఫ్, యూసీఎఫ్ నిధులను ఏ ఒక్క డివిజన్‌కు పరిమితం చేయకుండా... ప్రతి డివిజన్‌కూ సమానంగా కేటాయించి సమగ్రంగా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు నలువాల రవీందర్, గుగ్గిల్లపు జయశ్రీ, సుధగోని మాధవి, జమ్ము, యూసుఫ్, అలీ, గడ్డి ప్రదీప్, మల్లేశం, పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరానికి కవ్వంపల్లి కొత్తగా మంజూరు చేయించిందేమీ లేదు: జీవి రామకృష్ణారావు



**గన్నేరువరం, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో ఈనెల 21న మండల బిఆర్ఎస్ నాయకులు నిర్వహించే మహదర్నా పోస్టర్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం రామకృష్ణారావు మాట్లాడుతూ..... గన్నేరువరం మండలాన్ని ఏర్పాటు చేయించి,మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్ళేందుకు వీలుగా గుండ్లపల్లి – పొత్తూరు డబుల్ రోడ్డును మంజూరు చేయించడంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కీలకపాత్ర పోషించారన్నారు. బిఆర్ఎస్ హయాంలో టెండర్ ద్వారా కాంట్రాక్టర్ ను కేటాయించి, 70కోట్ల నిధులు విడుదల చేసినా ఎందుకు రోడ్డును పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. నూతన మండలంగా ఏర్పడిన గన్నేరువరంలో రసమయి మంజూరు చేసిన వాటికే కొబ్బరికాయలు కొడుతున్నడే తప్ప కవ్వంపల్లి కొత్తగా చేసిందేమి లేదని ఆరోపించారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మించడంలో విఫలమైన ఎమ్మెల్యే కవ్వంపల్లికి కనువిప్పు కలిగేలా మండల బిఆర్ఎస్ నాయకులు మహపాద యాత్రను నిర్వహిస్తున్నారని కావున పాదయాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని మండల ప్రజలను జీవి రామకృష్ణారావు కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ జెడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, నాయకులు గూడూరి సురేష్,విక్రమ్ రెడ్డి,గూడెల్లి ఆంజనేయులు,అటికంటి శ్రీనివాస్,పీచు మహేందర్ రెడ్డి, పుల్లెల లక్ష్మణ్,న్యాత సుధాకర్, రవి, వంశీకృష్ణ రెడ్డి, ప్రభాకర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లక్ష్మీని అభినందించిన కౌన్సిలర్ ధారా నాగార్జున



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ ధారా నాగార్జున బుధవారం నాడు బిఎల్ ఓ లక్ష్మీ దంపతులకు చిరు సన్మానం చేశారు, నాగార్జున మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎస్ ఐ ఆర్ ఫామ్ విషయంలో లక్ష్మీ తనకు అందించిన ఉద్యోగ బాధ్యతను నూటికి నూరు శాతం పూర్తి చేశారు, అంతేకాక గత కొన్ని సంవత్సరాల నుండి 22వ వార్డుకి బి ఎల్ ఓ గా తన సేవను మరెన్నో అందించారు అంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకపై కూడా 22వ వార్డుకి మీ ఉద్యోగ బాధ్యత సేవలను అందించాలి అంటూ 22 వ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జున సేవలను కొనియాడారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?

మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడేటప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## విద్యార్థినికి నల్లగొండ తిరుపతి గౌడ్ నగదు ప్రోత్సాహకం



**మానకొండూర్, ఆగస్టు19(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలలో గత 10వ తరగతి పరిక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విధ్యార్థిని ఇజ్జగిరి నాగద్వైతకు గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ 1000రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ఏర్పాటు చేసి విద్యార్థిని తల్లిదండ్రులు ఇజ్జగిరి స్వప్న-కోటేశ్వర్ కు అందజేశారు. గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్యాల రాములు గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ గోపగోని నవీన్ గౌడ్,బీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్,దూలం మొగిలి, మాజీ ఎంపిటిసి జనగాం శంకరయ్య, గౌడ్, దూలం తిరుపతి గౌడ్, బొంగోని రేణుక గౌడ్, గాజుల తిరుపతి గౌడ్, ఏరుకొండ లక్ష్మయ్య, నల్లగొండ కొమురయ్య గౌడ్, కాట కనకయ్య, రంగు పెద్ద సంపత్ గౌడ్,దూల వీరాస్వామి గౌడ్, జనగం నరసయ్య గౌడ్, గాజుల రమేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, గ్రామస్తులు నగదు అందజేతలో పాల్గొన్నారు.

## సహకార సంఘం నూతన కార్యవర్గం



**లక్షెట్టిపేట, ఆగస్టు 19, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని జెండా వెంకటాపూర్ రైతు సహకార సంఘం నూతన చైర్ పర్సన్‌గా పట్టణానికి చెందిన చెల్ల నాగభూషణం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నస్పూరి సత్యం, సంఘం శ్రీనివాస్, గంగినేని హరీష్, భాగ్యమ్మ, సువర్ణ, సుధాకర్, జగ్గన్న, రాజయ్య, లింగయ్య, రత్తయ్య,జంగు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, గుల్లకోట చైర్ పర్సన్‌గా పెయ్యాల దేవేందర్ రెడ్డితో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సమక్షంలో పాలక వర్గాలకు నియామక పత్రాలు అందజేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు నూతన పాలక వర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు, వెంకట్రావ్ పేట్ సర్పంచ్ నలిమేల రాజు, నాయకులు పూర్ణ చందర్ రావు,దొంత నర్సయ్య, పింగళి రమేష్, మోహన్, సుమన్, సుధాకర్, అనుమాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం

కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులోఉండేలైకోపీన్‌అనేయాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

## పెళ్లిరోజున అన్నదానం - పేదల ఆకలి తీర్చిన కోమటిడి శ్రీనివాసరావు దంపతులు



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాజీ శివాలయం కమిటీ చైర్మన్ కోమటిడి శ్రీనివాసరావు జ్యోతి గార్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా భక్తి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలో వినాయకుడి గుడి, మెయిన్ రోడ్ నందు బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గుడికి వచ్చిన భక్తులు, బాటసారులు, పేదలకు వేడి వేడి అన్నం, కూర, పప్పు, స్వీట్ తో కూడిన భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు-జ్యోతి దంపతులు స్వయంగా వచ్చి అందరికీ ప్రసాదం అందించారు. భగవంతుడి దయతో మాకు లభించిన ప్రతి సంవత్సరం పేదల ఆకలి తీర్చడానికి ఉపయోగించాలని వారు తెలిపారు. అన్నదానం స్వీకరించిన వారు దంపతులకు దీవెనలు అందించారు. సేవా కార్యక్రమాన్ని చూసిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోనఫౌండేషన్ చైర్మన్‌కోననరసింహారావు,ఆలయకమిటీసభ్యులు, పాల్గొన్నారు.

## రెండు వైపులా వాగు... మధ్యలో గుంతల రోడ్డు - ప్రజల ప్రాణాలు గాలిలో

**- వర్షానికి జలమయం... దశాబ్దాలుగా పట్టని అధికారులు**
**- మూలుగుమడు-ఇనగాలి రహదారి దుస్థితి - వెంటనే వంతెన కావాలి" - ఇది రోడ్డా? కాలువా? - ప్రజల అవస్థలకు అంతం ఎప్పుడు**



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం మూలుగుమడు – ఇనగాలి మధ్య రహదారి పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. చిన్నపాటి వర్షం పడినా రోడ్డుపై నీళ్లు నిలిచిపోతున్నాయి. పెద్ద వర్షం వస్తే మనిషి లోతు నీళ్లు వచ్చి మూలుగుమడు నుండి గంపలగూడెం వరకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. **ప్రమాదాలకునిలయం:** రోడ్డుపైపెద్దపెద్ద గుంతలు,బురద ఉండడంతో ద్విచక్ర వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. పక్కనే వాగు ఉండడంతో చిన్న తప్పు జరిగినా ప్రాణాలు పోవడం ఖాయం. రోజూ ఈ రోడ్డుపై ప్రయాణించే విద్యార్థులు, రైతులు, రోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. **దశాబ్దాల నిర్లక్ష్యం** ఈ సమస్య గురించి గ్రామస్తులు పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చినా ఫలితం లేదు. ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి కోట్లు ఖర్చు చేస్తున్నా, ఈ రోడ్డు మాత్రం అనాథలా మిగిలిపోయింది. గ్రామస్తులు ఒక్కటే కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇక్కడ వంతెన నిర్మించాలి. రోడ్డును పూర్తిస్థాయిలోమరమ్మతు చేయాలి, వాపోతున్న ప్రజలు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలి


**మహేశ్వరం నగర ఏబీవీపీ కార్యదర్శి మూణావత్ రాజేష్ నాయక్**



**మహేశ్వరం ఆగస్టు 19, (ది క్రైమ్ న్యూస్):** పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాడుతుందని మహేశ్వరం నగర కార్యదర్శి, మూణావత్ రాజేష్ నాయక్ పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నగర కార్యదర్శి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ మహేశ్వరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం జరగాలనే ప్రధాన అంశంతోనే భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే జీవో నం, 97,ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఏబీవీపీ ప్రజాస్వామ్య పద్ధతిలో మరిన్ని ఉద్యమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అభిలాష్ చింటూ క్రాంతి సాయి కార్తీక్ రోహిత్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబుకు ఒకరోజు జైలు శిక్ష పదివేల జరిమానా

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణించాలి**
**కందుకూరు సీఐ హెచ్ వెంకటేశ్వర్లు**



**మహేశ్వరం ఆగస్టు 19, (ది క్రైమ్ న్యూస్):** మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వ్యక్తికి కోర్టు ఒకరోజు జైలు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించిందని కందుకూరు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న రాజ్ బీర్ సింగ్ (36). వాహనం ఆపి తనిఖీ చేయగా అతను మద్యం సేవించినట్టు తెలిసింది దీంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరు పరచగా స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సుజాత మోటార్ వెహికల్స్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం ఒకరోజు జైలు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడిపితే వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరమని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చెయలన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

- ప్రతిష్టాపన కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన అమ్మవారి భక్తులు





**మహేశ్వరం ఆగస్టు 19, (ది క్రైమ్ న్యూస్):** మహేశ్వరం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా గడికోటలో శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడప నుండి వివిధ సంఘాల నుండి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చి మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులైన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ దాతల నుండి సేకరించిన ప్రతి రూపాయిని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వినియోగించినట్లు ఆయన తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోరల రమేష్, గ్రామ పెద్దలు కర్రొల చంద్రయ్య, స్వర్ణగంటి ఆనందం, పోతర్ల సుదర్శన్, కూన యాదయ్య, అల్లె కుమార్, సూర్యనారాయణ రెడ్డి, కాకి ఈశ్వర్ , మోదిని శివమూర్తి, పోతర్ల అంబయ్య, నిమ్మగూడెం సుధీర్, ఆకుల వీరి బాబు, వనంపల్లి శ్రావణ్, కాకి పరమేష్, అల్లే బిక్షపతి, స్వర్ణగంటి సంజీవ, పోల్కం బాలయ్య, కాడెమోని ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మవాడలో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన నగర కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ టౌన్,ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 39వ డివిజన్ పోచమ్మవాడలో యూఐడిఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారు, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోచమ్మవాడలో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు, పారిశుద్ధ్య పరంగా మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావ్, కార్పొరేటర్లు మాసం గణేష్, తాటి ప్రభావతి, బండ రమణారెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు, దేవసాని సరస్వతి సత్యనారాయణ, గాజా రామ శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కో-ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఈస్ట్ జోన్ నాయకులు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా వైశ్య భవన్ పునర్నిర్మాణ భూమిపూజ

హాజరైన కేంద్రమంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్‌లో ఉన్న ప్రతిష్టాత్మక వైశ్య భవన్‌ను అత్యాధునిక హంగులతో నూతన కన్వెన్షన్ హాల్‌గా పునర్నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు చేపట్టిన భూమిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గాంధీ రోడ్‌లోని వైశ్య భవన్ ప్రాంగణానికి చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లకు వైశ్యసేవ కేంద్రం నిర్వాహకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి అంకురార్పణ చేస్తూ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నూతన కన్వెన్షన్ హాల్‌కు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను అతిథులు ఆవిష్కరించారు. పూర్తి సహకారం అందిస్తాం: ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకే కాకుండా ప్రజలందరికి వేదికగా నిలిచే ఈ భవనాన్ని మరింత ఆధునిక వసతులతో కూడిన కన్వెన్షన్ హాల్‌గా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ భవన నిర్మాణ పనులకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైశ్యసేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి రమేష్‌తో పాటు పలువురు ప్రముఖ ఆర్యవైశ్యులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామంలో ఉచిత క్యాన్సర్ శిబిరం




**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** మధిర మండలం కృష్ణాపురం గ్రామపంచాయతీలో ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని బుధవారం నాడు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్ రావు, గ్రామ మాజీ సర్పంచ్ భూక్య నారాయణ, ఆశా కార్యకర్త సునీత, పంచాయతీ కార్యదర్శి నరేష్ లు. ఈ సందర్భంగా కర్నాటి రామారావు మాట్లాడుతూ... ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారికి గురవుతున్నారని అటువంటి వారిని లక్ష్యం చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు, పురుషులకు 20వేల వరకు విలువచేసే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితశీగ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు రావడం చాలా సంతోషకరమని మహిళలు ఈ వ్యాధి గురించి డాక్టర్ కు చెప్పుకోవడానికి సిగ్గుతో భయంతో వ్యాధి ప్రారంభ దశలోనే నిర్ధారణ చేసుకోవడంలో విఫలం అవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండటం కొరకు ఈ శిబిరం ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ మైకేల్ స్టాఫింగ్ నర్స్ కళ్యాణి రవళి ఈశ్వర్ చంద్ర మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. . భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చునీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

# కరీంనగర్‌లో నేడు" స్టూడెంట్ మార్చ్"

## 'ఫీజుల బకాయి బిజెపి లడాయి' ప్రోగ్రాం

హాజరుకానున్న బిజెపి స్టేట్ చీఫ్ రామచందర్రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ ప్రోగ్రాం ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున చేపట్టనున్న "ఫీజుల బకాయి – బిజెపి లడాయి" "స్టూడెంట్ మార్చ్" ఏర్పాట్లను బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేవైఎం నేతలతో కలిసి పరిశీలించారు. గీతా భవన్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీ మార్గం , కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, బీజేవైఎం నేతలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన పెండింగ్ రియంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ఫీజుల బకాయి – బిజెపి లడాయి" కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయని, అందులో భాగంగా కరీంనగర్‌లో తలపెట్టిన ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులుకుండే గణేష్ హాజరవుతారని తెలిపారు.

# గురుకుల హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు వినతిపత్రం అందించిన పేరెంట్స్ కమిటీ



**మహేశ్వరం ఆగస్టు 19, (ది క్రైమ్ న్యూస్):** నగరంలోని గాంధీభవన్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం గురుకుల బాలికల కళాశాలలో ఉన్న సమస్యలపై కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చెరుకూరి జంగయ్య అధ్యక్షతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు హాస్టల్లో నెలకొన్న సమస్యలపై వివరించి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చెరుకూరి జంగయ్య మాట్లాడుతూ రెండు నెలల క్రితం మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను నగరంలోని ఓ ప్రైవేట్ భవనానికి తరలించారు. దాంట్లో తగినన్ని సదుపాయాలైన ఆటస్థలం గాలి వెలుతురు ఇతర సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత భవణం లేక అద్దె భవనంతో విద్యార్థులు అవస్థలు పడుతున్న వేళ ప్రభుత్వం స్పందించి హాస్టల్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. హాస్టల్లో ఉన్న సమస్యలను విన్న మంత్రి సానుకూలంగా స్పందించి 15 రోజుల్లో హాస్టల్ నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారని పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చెరుకూరి జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గురుకుల బాలికల కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు.

# రహదారులు వంతెన నిర్మాణానికి రూ11 కోట్లు మంజూరు

డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు 1 వ డివిజన్ నాయకులు.. దోర్నాల నాగమురళి, సంతోష్ కుమార్......






**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** మధిర మండల పరిధిలోని రెండు రహదారులు ఒక వంతెన నిర్మాణానికి రూ 11 కోట్లు నిధులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం నుండి జిలుగుమడు వరకు. శివాలయం మీదుగా రహదారి నిర్మాణానికి రూ.4.50 కోట్లు, జిలుగు మాడు ఎన్టీఆర్ విగ్రహం నుండి నక్కలగరుబు గ్రామం వరకు 2.50 కిలోమీటర్ల రహదారికి మరో రూ.4..50 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. అలాగే వంగవీడు నక్కల గరుబు గ్రామాల మధ్య ఉన్న రహదారి మధ్యలో ఉన్న బాల వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి రూ.2 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. మధిర మండలంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధుల కేటాయింపులు భాగంగా ఈ అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం కృషితో మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 11 కోట్ల నిధులను మంజూరు చేస్తూ మండలంలో అభివృద్ధి పనులకు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ 1 వ డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళి, డివిజన్ కమిటీ సభ్యులు దోర్నాల సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు..

# గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి....

## కరీంనగర్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ




**కరీంనగర్ టౌన్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** గోమాతను జాతీయ మాతగా గుర్తించాలని కోరుతూ.. ప్రజల్లో దేశభక్తిని, గోసంరక్షణపై అవగాహనను పెంపొందించే లక్ష్యంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నమో మిషన్ వందే గోమాతరం సంస్థ ఆధ్వర్యంలో గురువారం గోసమేత తిరంగా ర్యాలీ అత్యంత ఘనంగా నిర్వహించారు. నగరంలోని చారిత్రక తెలంగాణ చౌక్ వేదికగా సాగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 200 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాతో ర్యాలీని అట్టహాసంగా ప్రారంభించారు. తెలంగాణ చౌక్ నుంచి ప్రారంభమైన ఈ తిరంగా ర్యాలీ బస్టాండ్ వరకు సాగి, తిరిగి తెలంగాణ చౌక్ వద్ద ముగిసింది. సుమారు 600 మంది విద్యార్థులు, యువతీ యువకులు, గోమాత ట్రస్ట్ సభ్యులు, నాయకులు ఉత్సాహంగా ఈ ప్రదర్శనలో భాగస్వామ్యులయ్యారు. చేతిలో జాతీయ జెండాలు పట్టుకుని, గోమాత జాతీయ మాతగా గుర్తింపు పొందాలని నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలీ నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నమో మిషన్ వందే గోమాత వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మద్విరాజ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు జూపెల్లి ధీరజ్, కో-ఫౌండర్లు వేణు, దీపక్, అదిశేషు, నవీన్, మాజీ కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గోమాత ట్రస్ట్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతుల బాధ్యత కాంట్రాక్టర్‌దా, సింగరేణిదా?

● ఓబీ మట్టి తరలింపు, భారీ వాహనాల రాకపోకలే ● ఓబీ మట్టి రవాణాతో రూ.40 లక్షల రోడ్డు ధ్వంసం ● సింగరేణి నిధులతోనే మళ్లీ మరమ్మతులా? ● ఓవర్‌లోడ్ వోల్వో లారీలపై చర్యలు తీసుకోవాలి ● ఓబీ మట్టి తరలింపుపై సమగ్ర విచారణ జరపాలి - కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తాం: ● బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్





**రామగిరి, ఆగస్టు 19:(ది క్రైమ్ న్యూస్):** ( సింగరేణి ఆర్‌జీ-త్రీ పరిధి నుంచి ఓబీ మట్టిని గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి తరలించేందుకు భారీ వాహనాలను ఉపయోగించడంతో పన్నూరు సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్, జీఎం కార్యాలయం, జేఎన్‌టీయూ యూనివర్సిటీ, వి.టి.సి. ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారిందని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు.ఓబీ మట్టి తరలింపులో ఓవర్‌లోడ్ వోల్వో లారీలు ఇష్టారాజ్యంగా తిరగడం వల్లే రోడ్డు దెబ్బతిన్నదని కార్మికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన రహదారి కొద్దికాలంలోనే తీవ్రంగా దెబ్బతినడం పట్ల సమగ్ర విచారణ అవసరమన్నారు. కార్మికుడి కాలు కోల్పోయిన ఘటనపై కూడా బాధ్యత ఎవరిది? ఈ మార్గంలో లారీలు, భారీ వాహనాల రాకపోకల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక సింగరేణి కార్మికుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయిన ఘటన కూడా జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.ప్రతిరోజూ సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ఏఎల్‌పీ మైన్‌కు వెళ్లే ఉద్యోగులు, జీఎం కార్యాలయానికి వెళ్లే అధికారులు, జేఎన్‌టీయూ యూనివర్సిటీ విద్యార్థులు, వి.టి.సి.కి వెళ్లే శిక్షణార్థులు ఈ రహదారిని వినియోగిస్తున్నారని చెప్పారు. ఇంత కీలకమైన రహదారిపై భద్రతా ప్రమాణాలను ఎందుకు నిర్లక్ష్యం చేశారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"మట్టి వాళ్లు వాడుకుంటారు -- రోడ్డు కూడా వాళ్లే వేసి అప్పగిస్తారు" అని గతంలో చెప్పిన అధికారులు ఓబీ మట్టిని తరలించేందుకు అనుమతి ఎవరు ఇచ్చారు? ఏ ఉత్తర్వులు, ఏ ఒప్పందం, ఏ నిబంధనల ప్రకారం అనుమతించారు? వాహనాలకు ఎంత పరిమాణంలో మట్టి తరలించేందుకు అనుమతి ఉంది? ఓవర్‌లోడ్‌ను ఎవరు పర్యవేక్షించారు? అనే ప్రశ్నలను గతంలో సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు, గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించిన మెగా కంపెనీ, పీడీఆర్ తదితర సంస్థలు మట్టిని వినియోగించుకుంటాయని, రోడ్డు దెబ్బతిన్న తర్వాత వారే రోడ్డు పునర్నిర్మించి సింగరేణికి అప్పగిస్తారని అధికారులు చెప్పారని శ్రీనివాస్ తెలిపారు.అయితే ప్రస్తుతం అదే రహదారిని సింగరేణి యాజమాన్యం లక్షల రూపాయల ప్రజా/కంపెనీ నిధులతో మరమ్మతులు చేయడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. నిబంధనల ప్రకారం రికార్డులు బయటపెట్టాలి తెలంగాణ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1966లో ఖనిజాల రవాణాకు అనుమతులు, డిస్పాచ్ పర్మిట్లు, పరిమాణం, తనిఖీలకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. అలాగే వీవీణ=ాూష్, 1957లో ఖనిజ రవాణాను నియంత్రించడం, వెయ్‌బ్రిడ్జిలు, చెక్‌పోస్టులు, తనిఖీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయి.కాబట్టి ఆర్‌జీ-త్రీ నుంచి ఓబీ మట్టి తరలింపుకు సంబంధించి ఎవరు అనుమతి ఇచ్చారు?ఏ ఉత్తర్వు/ఒప్పందం ప్రకారం అనుమతి ఇచ్చారు?ఎంత పరిమాణం ఓబీ మట్టి తరలించేందుకు అనుమతించారు?ఎన్ని వాహనాలు, ఎన్ని ట్రిప్పులు తిరిగాయి?వాహనాల బరువును ఎక్కడ, ఎలా తనిఖీ చేశారు?ఓవర్‌లోడ్ వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?రోడ్డు నిర్మాణానికి ప్రస్తుతం సింగరేణి ఎంత మొత్తాన్ని ఖర్చు చేస్తోంది? గతంలో "రోడ్డు మేమే వేసి అప్పగిస్తాం" అని చెప్పిన సంస్థలతో ఒప్పందం ఏమిటి?ఇప్పటి వరకు ఓబీ మట్టి తరలింపు ద్వారా సింగరేణికి/ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం లేదా ప్రయోజనం ఎంత? అనే వివరాలను సింగరేణి యాజమాన్యం ప్రజల ముందు ఉంచాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమానికి డబ్బులు లేవంటూ -- ప్రైవేట్ కాంట్రాక్టర్లకు మాత్రం కోట్ల విలువైన పనులా? సింగరేణి కార్మికులు రక్తం చిందించి, చెమటోడ్చి కంపెనీని అభివృద్ధిలోకి తీసుకొస్తున్నారని, కానీ కార్మికుల నివాస ప్రాంతాల్లో వర్షాలకు ఇళ్లు కారుతున్నా పట్టించుకోవడం లేదని శ్రీనివాస్ విమర్శించారు.తలుపులు, డ్రైనేజీలు, రోడ్లు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సదుపాయాల విషయంలో కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఒకవైపు కార్మిక సంక్షేమానికి నిధుల కొరత ఉందని చెప్పడం, మరోవైపు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు సంబంధించిన పనుల్లో సింగరేణి నిధులు ఖర్చు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.కార్మికులకు అన్యాయం -- ప్రైవేట్ కాంట్రాక్టర్లకు న్యాయం చేసే విధానాన్ని బీజేపీ సహించదని ఆయన హెచ్చరించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాంఆర్‌జీ-త్రీ ఓబీ మట్టి తరలింపు, భారీ వాహనాల రాకపోకలు, రోడ్డు నిర్మాణం--మరమ్మతులపై ఖర్చు, కాంట్రాక్టు నిబంధనలు, ప్రమాదాలు తదితర అంశాలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు.సింగరేణి కార్మికుల సంక్షేమం, ప్రజల భద్రత, కంపెనీ నిధుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని మొలుమూరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కేంద్ర విజిలెన్స్ కు ఫిర్యాదు చేస్తాం సింగరేణి కంపెనీలో ఉన్న విజిలెన్స్ అధికారులు పనిచేస్తున్నారా కంపెనీకి నష్టం చేసిన అధికారుల పైన చర్యలు తీసుకోరా కార్మిక కుటుంబాలకు అన్యాయం చేస్తారా కార్మిక కుటుంబాల ఉసురు మీకు తగులుతుంది జాగ్రత్త అనీ అవసరమైతే సంబంధిత కేంద్ర, రాష్ట్ర శాఖల ద్వారా సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు బీజేపీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మొలుమూరి శ్రీనివాస్ హెచ్చరించారు.

## కమాన్‌పూర్‌లో ఫోటోగ్రఫీ దినోత్సవం



**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండలంలోని లక్కి డిజిటల్ నందు మండల అధ్యక్షులు కొండి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, గుండారం సర్పంచ్ జంగిలి పోషాలు, కమానఉప సర్పంచ్ రఫీక్ సోహెల్ హజరై లూయిస్ డాగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి, అనంతరం మండల అధ్యక్షులు జెండా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్ తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు వడ్లకొండ తిరుపతి,ఉప అధ్యక్షులు బర్ల సది, ప్రధాన కార్యదర్శి దబ్బెట సంతోష్, కోశాధికారి జంగిలి పోచాలు, మాజీ అధ్యక్షులు, సందవేణి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, పోల్దసారి రమేష్, జూలపల్లి మాజీ ఎంపీటీసీ శంకర్,బిజెపి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్, స్థానిక వార్డు మెంబర్, అరుణ్,నవీన్, కాంగ్రెస్ నాయకులు మహేష్, లాల్లు, ఫోటో గ్రాఫర్లు సతీష్,చందు, చింటూ, కుమార్, అనిల్, నారాయణ, సుధాకర్, అజిత్,సాయి,శ్యామ్, రాజకుమార్, శేషి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా రాజీనామా చేయించి మరీ దీక్ష చేపిస్తం: ఇట్లు యువజన సంఘ నాయకులు



**గన్నేరువరం, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో డబుల్ రోడ్డుకోసం మండల యువజన సంఘ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు.కాలువ నాగరాజు మాట్లాడుతూ... కల్లబొల్లి మాటల కవ్వంపల్లి ఆమరణ దీక్ష కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తాడా, కాంట్రాక్టర్ పై చేస్తాడా అంటూ ప్రశ్నిస్తూ ఎమ్మెల్యే మాటలు నమ్మేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరని, మండల ప్రజలపై కపట ప్రేమ చూపిస్తూ ఆమరణ నిరాహారదీక్ష చేస్తాననడం కాదని, రాజీనామా చేసి దీక్ష చేస్తే దీక్షకు తాము మద్దతిస్తామంటూ హితవు పలికారు.మండల ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి రోడ్డుపై రాజకీయాలు చేస్తున్నాడని, వచ్చే జెడ్పిటీసి ఎన్నికల్లో కాంగ్రెస్ కు చుక్కలు చూపించి కవ్వంపల్లి రాజకీయ భవిష్యత్తుకు ముగింపు పలుకుతామని హెచ్చరించారు. రోడ్డుకిచ్చిన హామీపై ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పకపోగా ఎమ్మెల్యే ఆగ్రహానికి గురౌతున్నాడని, ఇప్పటి వరకు కల్వర్టులకు టెండర్లే వేయక కవ్వంపల్లే కాంట్రాక్టర్లను రాకుండా చేస్తూ సాకులు చెబుతున్నాడని ఆరోపించారు. పదిరోజుల్లో పనులు ప్రారంభించి మూడు నెలల్లో రోడ్డు పూర్తి చేయకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి మరీ ఆమరణ నిరాహారదీక్ష చేయిస్తామని కవ్వంపల్లిని హెచ్చరించారు. నాయకులు రాకేష్, ప్రవీణ్, నరేష్, గౌతమ్, హరీష్, రాజు, సంతోష్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు, మయూరి నగర్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్):** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మయూరి నగర్ కాలనీలో 5 లక్షల 75 వేల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసినబోరును బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. బీరప్ప దేవాలయం నిర్మాణ పనుల ప్రారంభం.. రామచంద్రాపురం డివిజన్ ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బీరప్ప దేవాలయం నిర్మాణ పనులను బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కురుమసంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం అతివేగంతో వాహనం నడిపి వ్యక్తి మృతికి కారణం

### అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి వ్యక్తి మృతికి కారణమై నిందితుడికి రెండేళ్ల సాధారణ జైలుశిక్ష, జరిమానా

**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 98/2017,సీసీ నంబర్ 439/2017 కేసులో నిందితుడు కురకుల అశోక్, తండ్రి:చిన్న రాజయ్య,లక్కారం గ్రామంకు మంథని గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎ. సుధారాణి రెండేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా పోలీస్ తెలిపిన వివరాలు...13-11-2017న ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో ఫిర్యాదుదారు కన్నూరి అనసూయ తన 18 సంవత్సరాల కుమారుడు కన్నూరి శ్రీనివాస్ కూలి పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, నాగేపల్లి గ్రామ బస్‌స్టాండ్ సమీపంలో నిందితుడు యా 25 ు 0679 నంబరు గల టిప్పర్ లారీని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ శ్రీనివాస్‌ను ఢీకొట్టినట్లు ఫిర్యాదు చేశారు.ఈ ప్రమాదంలో శ్రీనివాస్ కుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను పెద్దపల్లి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా,అదే రోజు ఉదయం సుమారు 03:00 గంటలకు ప్రగతిపూర్ వద్ద మృతి చెందాడు. ఫిర్యాదు మేరకు రామగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి,అప్పటి ఎస్ఐ పి.శంకరయ్య దర్యాప్తు నిర్వహించారు.కేసు విచారణ సందర్భంగా ప్రభుత్వ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్ధ కుమార్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు.కేసు దర్యాప్తు,ఆధారాల సేకరణలో సమర్థవంతంగా సహకరించిన కోర్టు డ్యూటీ అధికారి ఏ. మల్లేష్, పీసీ-10, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ఎన్‌డీపీఎస్ కేసులో ఇద్దరు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో ఇద్దరు నిందితులకు న్యాయస్థానం శిక్ష విధించింది. నిందితులు ఏ1 జైస్వాల్ మీనా, ఏ2 తహేరా బేగంలకు పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.సునీత ఒక్కొక్కరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. పోలీస్‌లు తెలిపిన కేసు వివరాలు 2018 ఫిబ్రవరి 18న పన్నూర్ గ్రామంలోని జేఎన్‌టీయూహెచ్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో రామగిరి పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏ1 జైస్వాల్ మీనా వద్ద4 కిలోలు,ఏ2 తహేరా బేగం వద్ద 3 కిలోలు, మొత్తం 7కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.70,000గా అంచనా వేశారు.నిందితులపై రామగిరి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 26/2018గా, ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(సి)తో పాటు 20(సి) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితులపై న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేయగా, కేసు విచారణకు వచ్చింది.కేసులో నేరం రుజువు అయ్యేలా ప్రభుత్వ న్యాయవాది శ్రీ అర్ధ కుమార్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, కేసును న్యాయస్థానంలో పటిష్టంగా నిరూపించేందుకు కృషి చేసిన ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, సీఐ బుద్ధె స్వామి, ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీనివాస్ అందించిన సహకారాన్ని అప్పటి దర్యాప్తు అధికారి టీ . శంకరయ్య, సీఐ సి హెచ్ . నతేష్, సీఐ జి . సతీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్ధ కుమార్, కోర్టు విధుల్లో సహకరించిన ఎస్ కె షాహాబాజ్ పీసీ -648, ఎ . మల్లేష్ పీసీ - 10, లైజన్ ఆఫీసర్ పి . కోటేశ్వరరావు హెచ్ సీ 2465లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ అభినందించారు.

## ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ





**లక్షెట్టిపేట, ఆగస్టు 19 (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని గుల్లకోట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ కోసం భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహాయ సహకారాలు ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను కోసం ఎప్పుడూ ఉంటాయన్నారు. ఎమ్మెల్యే కి ప్రజలు అన్న ప్రజలు కొలిచే దేవుళు ళ్ళ అన్న ఎనలేని అభిమానం అని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కి ప్రజలే దేవుళ్ళు అని గుర్తు చేశారు. అనంతరం మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. అంతకుముందు గ్రామస్తులు సురేఖమ్మకి ఘన స్వాగతం పలికి కార్యక్రమం ఆరంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, సర్పంచ్లు బానేష్, భాను జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి

### పఠాన్ చేరు నియోజకవర్గ ఫోటోగ్రాఫర్ల అందరికి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పఠాన్ చేరు వారి ఆధ్వర్యంలో పటాన్ చేరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు పవన్, వీరేశం, రాజేశ్వర్, రజనీకాంత్, సుధాకర్, అశోక్, కార్తీక్ గౌడ్, నరసింహా, సునీల్, శంకర్, రవీందర్, సతీష్, సదానందం, అశోక్, మహిపాల్ రెడ్డి, వీరన్న, నరసింహా, పరమేశ్వరరావు, మురళి, నరేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే సద్వినియోగం చేసుకోవాలి: తాసిల్దార్ వాసంతి



**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** భూముల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. బుధవారం నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ అధ్యక్షతన ఆధ్వర్యంలో భూభారతి - రీ సర్వే కార్యక్రమంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ. భూములు అవకతకాలు ఉంటే రీ సర్వేలో యధా విధిగా చేయడం జరుగుతుంది అని అన్నారు. పెద్దపల్లి ఏడి. సోమేశ్వర్ ,తహసిల్దార్ వాసంతి, ఆర్ ఐ స్రవంతి. జిపిఓ.జ్యోతి.ఉప సర్పంచ్ శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు, అధికారులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నాగారం గ్రామంలోని గ్రామ కంఠభూమి, చెరువు శిఖం భూములు, రోడ్డు డ్రైనేజీ భూములు, ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు, మొత్తం అన్ని భూములు,రీ సర్వే చేసి ఇస్తామని పెద్దపెల్లి ఏడి, సోమేశ్వర్, మిగతా సర్వేయర్‌లు చెప్పారు.

# ఫిర్యాదు పట్ల ఎస్ఐ నిర్లక్ష్యం..సర్పంచ్‌పై దాడి..

● ఎస్ఐ గీత పై ఎస్పీకి పిర్యాదు.. ● సారంగాపూర్ మండల ఎస్ఐ తీరుతో జంకుతున్న సర్పంచ్‌లు.. ● ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని మహేష్ డిమాండ్..




**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ సర్పంచ్ ఎస్.ఐ. గీత పైన ఆరోపణ చేస్తూ జిల్లాఎస్పీకి పిర్యాదు చేసారు.. సర్పంచ్ తన ఆవేదన వక్తం చేస్తూ...తనను చంపుతానంటూ గొడ్డలితో తిరుగుతున్న వ్యక్తిపై ముందస్తుగానే పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే తనపై దాడి జరిగిందని రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మహేష్ కథనం ప్రకారం, తన తమ్ముడు బాస నాగేందర్ ఈ నెల 14న గ్రామంలో గొడ్డలి వెంట పెట్టుకొని తిరుగుతూ తనను చంపుతానని బహిరంగంగా బెదిరించాడు. మరుసటి రోజు స్వాతంత్ర్య దినోత్సవ జెండా వందనం కార్యక్రమంలో తనను చంపుతానని కూడా పలువురి సమక్షంలో హెచ్చరించినట్లు తెలిపారు. ఈ విషయంపై అదే రోజు సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ పాకాల గీత కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, తన ప్రాణానికి ముప్పు ఉందని స్పష్టంగా వివరించినట్లు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించిన రసీదు కూడా తన వద్ద ఉందన్నారు. అయితే, ముందస్తు హెచ్చరిక ఉన్నప్పటికీ తగిన నివారణ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తాను ముందే చెప్పినట్లుగానే ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో తనపై దాడి జరిగిందని పేర్కొన్నారు. ముందస్తు ఫిర్యాదును సకాలంలో పరిశీలించి చర్యలు తీసుకుని ఉంటే ఈ ఘటనను నివారించే అవకాశం ఉండేదని ఆయన అన్నారు. దాడి అనంతరం తన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినప్పటికీ, తనపై జరిగిన దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బందెల రవీందర్ తోపాటు తనపైనా కేసులు నమోదు చేయడం వెనుక ఉద్దేశ్యంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలు తనతో పాటు గొడవను అడ్డుకున్న వారిని ఇబ్బందులకు గురిచేయడానికేనని ఆరోపించారు. ఇదిలా ఉండగా, గత ఐదు నెలలుగా తమ అన్నదమ్ముల మధ్య భూ వివాదంపై సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు చర్చలు, పంచాయతీలు నిర్వహించారని తెలిపారు. ఈ క్రమంలో ఒప్పంద పత్రాలు తయారుచేసి వాటి ప్రతులను పోలీస్ స్టేషన్‌లోనే ఉంచుకున్నారని ఆరోపించారు. ఈ అంశంపైనా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ముందస్తు ఫిర్యాదు అందుకున్న తర్వాత ఎస్ఐ తీసుకున్న చర్యలేమిటి? దాడి జరగకుండా ఎందుకు నివారించలేకపోయారు? అనంతరం తనపైనా, దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిపైనా కేసులు నమోదు చేయడానికి గల కారణాలేమిటి? అనే అంశాలపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి విచారణ జరపాలని మహేష్ డిమాండ్ చేశారు. తనకు భవిష్యత్తులో ఎటువంటి ప్రాణహాని కలగకుండా తక్షణమే పోలీసు రక్షణ కల్పించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా పక్షపాతం జరిగి ఉంటే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీని కోరారు. ఆగస్టు 14న సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ముందస్తు ఫిర్యాదు రసీదు ప్రతిని కూడా ఎస్పీకి సమర్పించినట్లు రేచపల్లి సర్పంచ్ బాస మహేష్ తెలిపారు.

# సంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీవీ వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం మండలస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... గ్రామాల్లో తాగునీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి, నీటి వనరుల వద్ద పరిశుభ్రతను పాటిస్తూ నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోపం, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని,తక్కువ నీటితో తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను ప్రోత్సహించాలన్నారు. నీటి పొదుపు పద్ధతులను విస్తరించి,వర్షాభావ పరిస్థితులకు అనుకూలమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడంతో పాటు పశువులకు ముందస్తుగా మేత, తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాలు, ఉష్ణోగ్రతలపై ముందస్తు సమాచారాన్ని రైతులకు చేరవేసేలా వ్యవసాయం, నీటిపారుదల, పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖలు కలిసి మండలాల వారీగా కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు.గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన పంచాయతీలు కాంగ్రెస్ ప్రభుత్వంలో బలోపేతమయ్యాయని, గత పాలకుల అడ్డగోలు ఖర్చులతో ఖజానా ఖాళీ అయి ప్రభుత్వం అప్పుల్లో కూరుకు పోవడంతో బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుందే తప్ప ప్రభుత్వం కావాలని చేస్తున్నది కాదని స్పష్టం చేశారు.సర్పంచ్, ఉప సర్పంచ్ల మధ్య నెలకొన్న విభేదాలతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉన్నందున,చెక్ పవర్ విషయంలో ఎదురవుతున్న సమస్యలు నివారించే దిశగా ప్రభుత్వం త్వరలో తగు నిర్ణయం తీసుకోనున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం కార్యాలయ ఆవరణలో నెలకొల్పిన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తాసిల్దార్ విజయకుమార్, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# కొంపల్లిలో బీజేపీ ఎస్ఐఆర్ రెండో దశ కార్యశాల...





**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) కొంపల్లి, ఆగస్టు 19:** ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్--2026)లో రెండో దశ కార్యాచరణపై కుత్బుల్లాపూర్ అసెంబ్లీ స్థాయి కార్యశాలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం కొంపల్లి డివిజన్‌లోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. అసెంబ్లీ ఎస్ఐఆర్ కన్వీనర్ శివాజీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి.గిరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో హాజరయ్యారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కార్యకర్తలు ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవాలని సూచించారు. రానున్న రోజుల్లో సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ జెండా ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని రానున్న స్థానిక ఎన్నికలకు ప్రారంభ ప్రక్రియగా భావించి, బాధ్యతలు చేపట్టిన నాయకులు, కార్యకర్తలు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఎల్ఏ--2లు కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రతి బూత్‌కు పన్నా ప్రముఖ్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల గుర్తింపు కార్యక్రమాన్ని పటిష్ఠంగా చేపట్టాలని సూచించారు. మేడ్చల్ అర్బన్ జిల్లాలో అత్యధిక డివిజన్లను గెలుచుకునేలా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయ సెల్ కన్వీనర్ సుమన్‌రావు, కుత్బుల్లాపూర్ సర్ కన్వీనర్ నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేష్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, గరిగె శేఖర్, మండల అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, వెంకటేష్ నాయక్, మల్లేష్, సుధాకర్, కొంపల్లి డివిజన్ అధ్యక్షుడు పెద్దబుద్ధుల సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అస్మిత కంబైన్డ్ సెపక్ తక్రా లీగ్......!



**మానకొండూర్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** సెపక్ తక్రా లాంటి క్రీడలతో శారీరక ధృఢత్వం, క్రమశిక్షణ , ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం,జట్టు స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కరీంనగర్ సెపక్ తక్రా అసోసియేషన్ క్రీడా నిర్వాహకులు తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ లో గల ఈ లైట్ వరల్డ్ పాఠశాలలో బుధవారం అస్మిత కంబైన్డ్ సెపక్ తక్రా లీగ్ 2026-27ను ఘనంగా నిర్వహించారు. జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ... మహిళా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వాళ్ళ ప్రతిభను వెలికి తీసి, క్రీడల్లో మరిన్ని అవకాశాలు కల్పించే లక్ష్యంతో అస్మిత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.బాలికలు,యువ మహిళలు క్రీడల్లో పాల్గొనడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందని సూచించారు. మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను నిర్భయంగా ప్రదర్శించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ కరీంనగర్ జిల్లాలో సెపక్తకను క్రీడను మరింత ప్రాచుర్యంలోకి తీసుకువచ్చి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత నిచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న ఎలైట్ వర్డ్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ అనుమాండ్ల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు,కన్న కృష్ణ, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కరుణాకర్ రెడ్డి,ఖేలో ఇండియా పరిక్షకుడు చేతన్,ఎలైట్ పాఠశాల చైర్మన్ సుదగోని సంతోష్ గౌడ్, డైరెక్టర్ అన్నాడి భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ షైనీ నాథన్,పిఈటీ కుమార్, మహిళా క్రీడాకారిణిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో సంత్ రవిదాస్ జయంతి



**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) కొంపల్లి, ఆగస్టు 19:** సమాజంలో సమానత్వానికి ప్రతీక సంత్ గురురవిదాస్ అని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరివర్ధన్‌రెడ్డి అన్నారు. కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో బుధవారం సంత్ రవిదాస్ జయంతి సందర్భంగా ఈ నెల 22న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమం పోస్టర్‌ను బీజేపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గిరివర్ధన్‌రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు మాట్లాడారు. సంత్ రవిదాస్ బోధనలు ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ నెల 22న నిర్వహించనున్న 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు, సంత్ రవిదాస్ భక్తులు, అంబేడ్కర్ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు, సంత్ రవిదాస్ జయంతి ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ కె. సుధాకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేఖ, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని, ఉత్సవ కమిటీ కో-కన్వీనర్లు నవీన్, రాజ్‌కుమార్, వనమాల, బీజేపీ సీనియర్ నాయకుడు పద్మ ప్రసాద్, కొంపల్లి అధ్యక్షుడు సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో రైతులకు ఎల్.ఆర్.ఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**రామగిరి, ఆగస్టు 19(ది క్రైమ్ న్యూస్):-** ల్యాండ్ మార్క్ రీజన్ అగ్రి (ఎల్.ఆర్.ఏ) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీపురం గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఆర్.ఏ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పత్తి సాగులో అంతర పంటల ప్రాముఖ్, సహజ కషాయాల తయారీ, వినియోగం గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వేయాలని, 4ఆర్ పద్ధతులను పాటించాలని సూచించారు. పత్తి పంటలో 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయవద్దని, అత్యంత విషపూరితమైన పురుగు మందులను అసలు వాడవద్దని రైతులకు స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయంతో పాటు ఆగ్రోఫారెస్ట్రీ ప్లాంటేషన్ చేపట్టాలని పిలుపునిచ్చారు. కూలీల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ, పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తప్పనిసరిగా పి.పి.ఇ కిట్ ధరించాలని, ఇంటి వద్దగానీ, చేను వద్దగానీ ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే కూలీల వివరాలను రికార్డు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు తోట సురేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సి.హెచ్. మహేష్, ప్రశాంత్ రాజు తో పాటు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలి: క్వాలిటీ జి.ఎం



**రామగిరి, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):-** వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలని రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ జె.వెంకటరమణ అన్నారు. ఆయన బుధవారం రామగుండం-త్రీ ఏరియాలో పర్యటించారు.నూతనంగా రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయం నందు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాణ్యత విభాగం జి.ఎం మాట్లాడుతూ బొగ్గు నాణ్యతలో ఆర్జీత్రీ ఏరియా ముందంజలో ఉందని, మున్ముందుఇలాగే కొనసాగిస్తూ, వినియోగదారునికి నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం వారు ఏరియా లోని ఓ.సి.పి-వన్ ఉపరితల గనిని సందర్శించారు. కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగధిపతులు బి.టి.మురళీకృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, ఆసిఫ్ యాసిన్, అప్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, రవి చరణ్, మనోజ్ ఇతర అధికారులు ఉన్నారు.

# అర్హులకే ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఆగస్టు19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లిలో పాండ్రాల స్వప్న-ప్రవీణ్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పాండ్రాల స్వప్న-ప్రవీణ్ దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దావ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, స్థానిక సర్పంచ్ కనకం సుజాత, పార్టీ గ్రామ శాఖాధ్యక్షుడు కనకం కుమార్, సొసైటీ చైర్మన్ గంగుల రాంరెడ్డి, వైస్ చైర్మన్ పాండ్రాల కనక రాజేశం,నాయకులు ఓదెల యాదవ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుమల్ రెడ్డి, వై.సుధాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బాకారపు సమ్మయ్య, బి.ఆంజనేయులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!

నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హోం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

# స్పోర్ట్స్

# 165 రన్స్ తేడాతో భారత్ ఘనవిజయం

**10 వికెట్లతో చెలరేగిన మానవ్ సుతార్**

**సిరీస్ లో 1-0 ఆధిక్యంలో టీమ్ ఇండియా**

గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. దేశానికి ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ (ఔజ) ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది. రెండో ఇన్నింగ్స్‌లో 24 ఏళ్ల మానవ్ సుతార్ అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో లంక వెన్నువిరిచాడు. కేవలం 55 రన్స్ మాత్రమే ఇచ్చి ఏకంగా 6 వికెట్లు పడగొట్టి తన తొలి 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో తీసిన 4 వికెట్లతో కలిపి మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 2/16 తో అద్భుత సహకారం అందించగా, పేసర్లు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ




చెరో వికెట్ దక్కించుకున్నారు. దినేష్ చండిమాల్ కంకషన్ కారణంగా వైదొలగడం, అతడి స్థానంలో వచ్చిన పసిందు సూరియబండార గోల్డెన్ డకౌట్ అవ్వడం లంకను కోలుకోలేని దెబ్బతీసింది. కెప్టెన్ ధనంజయ డి సిల్వా, సోనాల్ దినుష కాసేపు పోరాడినా భారత స్పిన్ దాడిని తట్టుకోలేకపోయారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియా, సాయి సుదర్శన్ స్థానంలో నంబర్ 3 లో వచ్చిన దేవదత్ పడిక్కల్ క్లాసిక్ సెంచరీ (167) తో తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్ (82), ధ్రువ్ జురెల్ (51) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో సోనాల్ దినుష సెంచరీ, నిరోషన్ డిక్వెల్లా (80) పోరాటంతో 284 రన్స్ చేయగా, ఇండియాకు 178 పరుగుల భారీ లీడ్ లభించింది.రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా 193 పరుగులకు ఆలౌట్ అయింది. రిషభ్ పంత్ కేవలం 53 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, టెస్ట్ క్రికెట్ చరిత్రలో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. పడిక్కల్ 44, రాహుల్ 35 రన్స్ చేసి సహకరించారు. గాలేలో అత్యధిక విజయవంతమైన ఛేజ్ 344 మాత్రమే కాగా, 372 రన్స్ ఛేజింగ్‌లో లంక ఏ దశలోనూ విజయం వైపు సాగలేకపోయింది. చారిత్రక 600వ టెస్టులో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన గిల్ సేన డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో కీలకమైన ఆధిక్యాన్ని దక్కించుకుంది. కాగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో ఘన విజయం సాధించినప్పటికీ భారత్ వరల్డ్ టెస్టు ఛాంపియన్?షిప్? పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ తర్వాతి స్థానంలోనే కొనసాగుతోంది. ఈ మ్యాచ్ ఫలితం అనంతరం భారత్ పాయింట్ పర్సంటేజీ పెరిగింది. కానీ టేబుల్?లో పొజిషన్?లలో మాత్రం ఎలాంటి తేడా లేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా 53.33 పర్సంటేజీతో ఐదో స్థానంలో ఉంది. తాజా మ్యాచ్ ఫలితం పట్టికలో ఏ జట్టు స్థానాన్ని కూడా ప్రభావితం చేయలేదు. అయితే భారత్ పర్సంటేజీ మాత్రం 48.15 నుంచి 53.33కు పెరిగింది. అదే సమయంలో శ్రీలంక 41 నుంచి 33.33 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఐదో ప్లేస్?లో ఉండగా, శ్రీలంక ఆరో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, బంగ్లాదేశ్ మాత్రం భారత్ కంటే మెరుగైన ప్లేస్?లో ఉంది. ఆ జట్టు రీసెంట్?గా ఆస్ట్రేలియాపై సాధించిన విజయమే అందుకు కారణం. బంగ్లా ప్రస్తుతం 66.67 పాయింట్ పర్సంటేజీతో నాలుగో స్థానంలో ఉంది. ఇక ఈ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 77.78 శాతంతో ?టాప్?లో ఉంది. సౌతాఫ్రికా 75 శాతంతో రెండో స్థానంలో ఉంది.



## రుతురాజ్ గైక్వాడ్ చెత్త కెప్టెన్..

**అతని కెప్టెన్సీలో సీఎస్‌కే ప్లే ఆఫ్స్ కూడా చేరదు**

**రుతురాజ్ పై సంజూ శాంసన్ తీవ్ర విమర్శలు!!**

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ చెత్త కెప్టెన్ అని ఆ జట్టు స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ అన్నట్లు ఓ ఫేక్ న్యూస్ నెట్టింట వైరల్ అవుతుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో సీఎస్‌కే ఫైనల్ కూడా చేరదని సంజూ అన్నట్లుగా ఉన్న ఈ పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ ఫేక్ పోస్ట్ అని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. ఏ ఇంటర్వ్యూలో కూడా సంజూ ఈ వ్యాఖ్యలు చేయలేదని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడుతూ స్పష్టం చేశాడు. సీఎస్‌కే తరఫున ఏ బాధ్యతలైనా చేపట్టేందుకు సిద్దంగా ఉన్నానని సంజూ అన్నట్లుగా ఈ ఫేక్ పోస్ట్‌ను క్రియేట్ చేశారు. 'రుతురాజ్ విఫలమయ్యాడు.. సీఎస్‌కే సారథ్య బాధ్యతలు అందుకునేందుకు సిద్దంగా ఉన్నారా? 'అని ఇంటర్వ్యూయర్ ప్రశ్నించగా.. 'అవును. సీఎస్‌కే తరఫున ఏ బాధ్యతలైనా చేపట్టేందుకు రెడీగా ఉన్నా. కెప్టెన్‌గా నాకు అనుభవం ఉంది. రుతురాజ్ సారథ్యంలో సీఎస్‌కే సాధించిందేం లేదు.అతనో చెత్త కెప్టెన్. వరల్డ్ బెస్ట్ ఎలెవన్ ఇచ్చినా అతను ఏం చేయలేడు. కనీసం సీఎస్‌కేను ప్లే ఆఫ్స్ కూడా చేర్చలేడు. సీఎస్‌కే నాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇస్తే.. స్వీకరిస్తా. రుతురాజ్ ఏం చేయలేడు. అందుకే సీఎస్‌కే సారథ్య బాధ్యతలు చేపట్టాలనుకుంటున్నా.'అని సంజూ శాంసన్ అన్నట్లుగా ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు. ఈ పోస్ట్‌పై స్పందించిన ఆకాశ్ చోప్రా.. ఫేక్ అని తేల్చేసాడు. అందరూ నమ్మదగిన రీతిలో రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇలాంటి ఇంటర్వ్యూ జరగలేదని స్పష్టం చేశాడు. 'సీఎస్‌కే తరఫున ఎలాంటి బాధ్యతలైనా చెప్పట్టేందుకు సిద్దంగా ఉన్నానని సంజూ చెప్పాడు. ఇది సరైనదే. నమ్మదగిన రీతిలోనేఉంది. ఇంటర్వ్యూయర్ రుతురాజ్ విఫలమయ్యాడు. సీఎస్‌కే సారథ్య బాధ్యతలు చెపడుతారా? అని అడిగాడు. సంజూ.. అందుకు సిద్దంగా ఉన్నానని, సీఎస్‌కే కోసం ఏమైనా చేస్తానని, రుతురాజ్ సారథ్యంలోనే సీఎస్‌కే సాధించిందేం లేదన్నాడు. రుతురాజ్ చెత్త కెప్టెన్. అతను జట్టును ప్లే ఆఫ్స్ కూడా చేర్చలేడని చెప్పాడు. జనాలు ఈ పోస్ట్ చదివితే నిజమేనని అంటారు. సీఎస్‌కే కెప్టెన్సీకి సంజూనే సరైనవాడని కూడా అంటారు. అతనికి ఒక్క అవకాశం ఇవ్వాలని కూడా సూచిస్తారు. అయితే కొందరు మాత్రం ఈ ఇంటర్వ్యూ లింక్ అడిగారు. అయితే ఈ ఇంటర్వ్యూ ఎక్కడా జరగలేదు. సంజూ శాంసన్ ఎక్కడా ఇలా చెప్పలేదు. ఇది ఫేక్ న్యూస్. అసలు ఈ తరహా ఇంటర్వ్యూనే జరగలేదు. సంజూ అనలేదు'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. 2024 నుంచి సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరలేదు.

### ఇంగ్లాండ్ చేతిలో భారత్‌కు ఓటమి

2026 హాకీ వరల్డ్‌కప్‌లో భారత్ పురుషుల జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. పూల్ డీలో భాగంగా సోమవారం ఇంగ్లాండ్?తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్?లో భారత్ 4-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో రౌండ్‌కు భారత్? అర్హత సాధించాలంటే తదుపరి పాకిస్థాన్‌పై మ్యాచ్?లో తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ వేల్స్?పై ఇంగ్లాండ్ గెలిస్తే, పాక్?తో మ్యాచ్?ను డ్రా చేసుకున్నా సరిపోతుంది. పూల్ స్టేజ్?లో భాగంగా ఆమ్‌స్టల్‌వీన్‌లోని వాగ్నర్ హాకీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ? ఉత్కంఠభరితంగా సాగింది. తొలి క్వార్టర్‌లో ఇంగ్లాండ్ జట్టు ప్రారంభంలోనే ఒక గోల్ చేసి 1-0 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, రెండో క్వార్టర్‌లో భారత్ అద్భుతంగా పుంజుకుంది. ఏకంగా రెండు గోల్స్ సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా ఒక గోల్ చేయగా, అదే క్వార్టర్‌లో దిల్ప్రీత్ సింగ్ మరో గోల్ చేసి భారత్‌కు 2-1 ఆధిక్యాన్ని అందించారు. అయితే మూడో క్వార్టర్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టు బలంగా పుంజుకుంది. ఆ జట్టు కొంతసేపటికే భారత్? స్కోరును సమం చేసింది. అంతేకాకుండా అదే దూకుడును ప్రదర్శించడంతో 3-2తో లీడ్?లోకి దూసుకెళ్లింది. నాలుగో క్వార్టర్‌లో భారత్‌కు కోలుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. అదే ఊపులో ఉన్న ఇంగ్లాండ్ ఇంకో గోల్ చేసి తమ ఆధిక్యాన్ని 4- 2కు పెంచుకుంది.

## నాల్గో రోజు ఆటలో తీవ్ర నాటకీయ పరిణామాలు

గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ నాల్గో రోజు ఆటలో తీవ్ర నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెడుతున్న సమయంలో రవీంద్ర జడేజా వేసిన ఒక నోబాల్ టీమ్ ఇండియాను నిరాశపరిచింది. జడేజా వేసిన బంతి షార్ప్‌గా టర్న్ అవుతూ లంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా బ్యాట్ ఎడ్జ్ తీసుకుని ఫస్ట్ స్లిప్‌లో సులభమైన క్యాచ్‌గా వెళ్లింది. అయితే ప్లేయర్లు సంబరాలు చేసుకునే లోపే అంపైర్ నోబాల్ సిగ్నల్ ఇచ్చాడు. జడేజా క్రీజు దాటి అడుగు వేయడంతో దక్కాల్సిన కీలక వికెట్ చేజారింది. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముఖంలో తీవ్ర అసహనం స్పష్టంగా కనిపించింది. తొలి ఇన్నింగ్స్‌లో 178 పరుగుల ఆధిక్యం సాధించిన ఇండియా, నాల్గో రోజు ఉదయం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి ఓవర్‌లోనే యశస్వి జైస్వాల్ డకౌట్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్ (35), దేవదత్ పడిక్కల్ (44) రెండో వికెట్‌కు 65 పరుగులు జోడించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన డాషింగ్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 69 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 66 రన్స్ బాదాడు. ఈ క్రమంలో టెస్ట్ క్రికెట్‌లో 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ బ్యాటర్‌గా పంత్ అరుదైన చరిత్ర సృష్టించాడు. జడేజాతో కలిసి 54 పరుగులు జోడించిన పంత్ అవుటైన తర్వాత మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఇండియా 193 పరుగులకే ఆలౌట్ అయింది.





## రవీంద్ర జడేజా సరికొత్త చరిత్ర..

శ్రీలంకతో గాలే అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జడేజా, టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ప్రస్తుతం ఐసీసీ పురుషుల టెస్ట్ ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న జడేజా, మూడో రోజు ఆటలో లంక బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టి ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు సోమవారం ఉదయం సెషన్‌లో శ్రీలంక టెస్ట్ కెప్టెన్ ధనంజయ డి సిల్వాను ఔట్ చేయడం ద్వారా జడేజా తన వికెట్ల ఖాతాను తెరిచాడు. అనంతరం మూడో సెషన్‌లో కేశర నువాంత వికెట్‌ను పడగొట్టి తన టెస్ట్ కెరీర్‌లో 350 వికెట్ల మైలురాయిని లాంఛనంగా అధిగమించాడు. 2012లో టీమిండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా, గాలేలో తన 90వ టెస్ట్ మ్యాచ్ ఆడుతూ ఈ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్ చరిత్రలో భారత్ తరఫున 350 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టిన ఐదో బౌలర్‌గా జడేజా రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 619 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు (1990-2008 మధ్య 132 టెస్టులు). కుంబ్లే తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (537 వికెట్లు), కపిల్ దేవ్ (434 వికెట్లు), హర్భజన్ సింగ్ (417 వికెట్లు) ఉన్నారు. ఇప్పుడు వారి సరసన జడేజా సగర్వంగా నిలిచాడు. కేవలం బౌలింగ్‌లోనే కాకుండా, ఆల్ రౌండర్‌గానూ జడేజా ప్రపంచ స్థాయి రికార్డును నెలకొల్పాడు. టెస్టుల్లో 4,000 కంటే ఎక్కువ పరుగులు చేసి, 350కి పైగా వికెట్లు తీసిన ప్రపంచంలోనే నాలుగో క్రికెటర్‌గా, భారత్ తరఫున దిగ్గజం కపిల్ దేవ్ తర్వాత రెండో ఆటగాడిగా నిలిచాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన దిగ్గజాల జాబితాలో.. కపిల్ దేవ్ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. అతడు 131 టెస్టుల్లో 5,248 పరుగులు, 434 వికెట్లు సాధించాడు. ఇయాన్ బోథమ్ (ఇంగ్లాండ్).. 102 టెస్టుల్లో 5,200 పరుగులు, 383 వికెట్లు.. డేనియల్ వెట్టోరి (న్యూజిలాండ్).. 113 టెస్టుల్లో 4,531 పరుగులు, 362 వికెట్లు.. రవీంద్ర జడేజా (భారత్).. 90 టెస్టుల్లో 4,108 పరుగులు.. 350ం వికెట్లు జూన్ 2026లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు ఎంపిక కాని జడేజా, లంకతో సిరీస్‌లో తిరిగి జట్టులోకి వచ్చి సత్తా చాటాడు. ఇప్పటివరకు 134 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 4,108 పరుగులు పూర్తి చేసిన జడేజా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగి 13 పరుగులు చేశాడు. తాజా ప్రదర్శనతో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు.

## టీమిండియా మైండ్ గేమ్ అదుర్స్!


శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ ఐదో రోజు ఆటలో టీమ్ ఇండియా యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన మైండ్ గేమ్‌తో లంక వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లాను బోల్తా కొట్టించాడు. బ్యాటింగ్ చేస్తున్న డిక్వెల్లాను క్లోజ్ ఫీల్డింగ్ లో ఉన్న జైస్వాల్ మాటలతో రెచ్చగొట్టి పెద్ద షాట్ ఆడేలా టెంప్ట్ చేశాడు. జైస్వాల్ వేసిన ఈ మైండ్ ట్రాప్ లో పడిన డిక్వెల్లా ఆ మరుసటి బంతికే భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు.డిక్వెల్లా క్రీజులో ఉన్నప్పుడు జైస్వాల్ దగ్గరగా వచ్చి మాటల యుద్ధం స్టార్ట్ చేశాడు. "కమాన్ యార్, ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఎన్నో షాట్లు ఆడావు కదా, ఇప్పుడు ఏదైనా చూపించు. డీప్ స్క్వేర్ లెగ్ వైపు సిక్స్ కొట్టు" అని జైస్వాల్ రెచ్చగొట్టాడు. దీనికి డిక్వెల్లా రియాక్ట్ అవుతూ, "ఇప్పుడు అవసరం లేదు, నన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లు, అప్పుడు సిక్స్ కొట్టి చూపిస్తా" అని బదులిచ్చాడు. వెంటనే జైస్వాల్ స్పందిస్తూ "తప్పకుండా తీసుకెళ్తాం, నువ్వు ఒక్క సిక్సర్ కొట్టు, నిన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లే బాధ్యత నాది" అని ఊరించాడు. ఈ మాటలతో ఏకాగ్రత కోల్పోయిన డిక్వెల్లా భారీ షాట్ కొట్టాలనే తొందరపాటులో పడ్డాడు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుసగా సంధించిన షార్ట్ పిచ్ బౌన్సర్లలో ఒకదానిని ఆడే క్రమంలో బంతి ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి చిక్కింది. దాంతో లంక కీలక వికెట్ కోల్పోయింది. జైస్వాల్ తెలివిగా ఆడిన మైండ్ గేమ్ ఇండియాకు ఒక క్రూషియల్ బ్రేక్ త్రూ అందించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. భారత్ కు ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో



లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది.


విశ్వేజి

# డేంజర్ వ్యాధులను సహితం మట్టుపెట్టు పెట్టే సూపర్ ఫుడ్ !..



### రోజూ ఇలా ట్రై చేయండి.

క్వినోవా అనేది పోషకాలను సమృద్ధిగా కలిగి ఉన్న శక్తివంతమైన ధాన్యం. ఇది ప్రధానంగా దక్షిణ అమెరికా దేశాల్లో ఉత్పత్తి అవుతూ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్నేహితుల ఆహార జాబితాలో కీలకంగా మారింది. ఇది ప్రోటీన్లకు గొప్ప మూలంగా ఉండటమే కాకుండా, గ్లూటెన్-ఫ్రీ ఫుడ్ కావడం వల్ల చాలా మంది ఆరోగ్య పరంగా దీన్ని తమ డైట్‌లో భాగం చేసుకుంటున్నారు. దీన్ని ఆహారంగా చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. క్వినోవా యొక్క ప్రయోజనాలు: క్వినోవాలో మన శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇది శాకాహారులు మరియు శాఖాహారులకు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది . మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. క్వినోవాలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ %దీ% వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు , ఖనిజాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ధాన్యంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . క్యాన్సర్, గుండె జబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్వినోవా గ్లూటెన్ రహితమైనది, కాబట్టి ఇది ఉదరకుహర వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారికి మంచి ఎంపిక. దీనిలో ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇది మనకు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్వినోవాలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్వినోవాలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది , డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనిని అన్నం లాగా వండుకోవచ్చు లేదా సలాడ్లు, సూప్‌లు, స్మూతీలలో కూడా ఉపయోగించవచ్చు. దీనిని పిండిగా కూడా ఉపయోగించి రొట్టెలు, ఇతర బేక్ చేసిన వస్తువులను తయారు చేయవచ్చు. ఇది పోషకమైన ఆరోగ్యకరమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## చెడు కొవ్వు కరిగించే ఈ కూరగాయలు తినండి... రిజల్ట్ మీరే చూడండి!

బరువు తగ్గాలని భావించేవారు బరువు తగ్గటం కోసం ఏం తినాలి? ఏం తినకూడదు అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. ఇటీవల కాలంలో బరువు తగ్గటం కోసం చాలా మంది రకరకాల డైట్‌లను ఫాలో చేస్తున్నారు. అయితే బరువు తగ్గాలంటే, సులభంగా బరువు తగ్గించే ఆహారాలను తినాలని కొందరు డైటీషియన్స్ చెప్తున్నారు. అయితే బరువుకు చెక్ పెట్టటంలో కొన్ని కూరగాయల పాత్ర చాలా ఉంటుందని అంటున్నారు. దోసకాయ దోసకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయాలలో ఫైబర్ అధికంగా ఉండటం కారణంగా ఇది బరువు తగ్గటానికి బాగా ఉపయోగపడుతుంది. దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన కడుపు నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది. దోసకాయలు ఆకలిని తగ్గిస్తాయి. ఇవి మన బరువును నియంత్రణలో ఉంచుతాయి. సొరకాయ సొరకాయలో కూడా బరువును తగ్గించే బోలెడు పోషకాలు ఉంటాయి. సొరకాయలో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. సొరకాయను కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. సొరకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువ.. ఇది మన ఆకలిని తగ్గిస్తుంది. దీంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. పుచ్చకాయ పుచ్చకాయ బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చాకాయలో కూడా వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీనిలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇది జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో పాటు బోలెడు పోషకాలు ఉంటాయి. ఇవి కడుపు నిండుగా ఉండేందుకు, ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా ఇవి మన బరువును తగ్గిస్తాయి. గుమ్మడికాయ గుమ్మడికాయలో చాలా తక్కువ క్యాలరీలు ఉంటాయి గుమ్మడికాయ మన బరువు తగ్గడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది ఇందులో ఫైబర్ నీరు అధికంగా ఉండడం వల్ల మన కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది గుమ్మడికాయను ఆహారంలో భాగంగా చేసుకుంటే కచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇది మన బరువును తగ్గించడానికి దోహదం చేస్తుంది. వీటితో కూడా బరువు తగ్గొచ్చు ఇక ఇవి మాత్రమే కాదు బ్రోకలీ, క్యాబేజ్, క్యాలీ ఫ్లవర్, పాలకూర, పుట్ట గొడుగులు కూడా మన ఆకలిని తగ్గించి మనం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. కనుక పై ఆహారాలు మీ భోజనంలో భాగం చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటుంది.

# పండ్లు తింటే ఆరోగ్యమని అతిగా తింటున్నారా? అయితే జాగ్రత్త!

చాలామంది పండ్లను ఇష్టంగా తింటారు. పండ్లు తింటే ఆరోగ్యంగా ఉంటామని భావించి ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో పండ్లను తమ ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారు. అయితే పండ్లు తింటే ఆరోగ్యం వస్తుందన్నమాట వాస్తవమే అయినప్పటికీ అతిగా పండ్లు తినడం మాత్రం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. పండ్లను అతిగా తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పండ్లు ఎక్కువ తింటే ఏమవుతుంది పండ్లలో సహజంగానే చక్కెరలు, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటామని భావించి వీటిని అతిగా తింటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాదు విపరీతంగా పండ్లు తింటే పండ్లలో ఉండే చక్కెర శరీరంలో దయాబెటిస్ ను పెంచుతుందని దయాబెటిస్ బాధితులుగా మారే ప్రమాదం ఉంటుందని కూడా హెచ్చరిస్తున్నారు. అతిగా పండ్లు తింటే ఈ అనారోగ్య సమస్యలు చాలామంది అన్నం తినడం మానేసి పండ్లను ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారు. పండ్లలో చక్కెర, పీచు ఎక్కువగా ఉంటాయి. ఫలితంగా దయాబెటిస్ ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంటుందని జీర్ణ వ్యవస్థకు సంబంధించి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కడుపు ఉబ్బరం, మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు అందుకే పండ్లు తినాలి అనుకునేవారు రోజుకు ఎన్ని పండ్లు తినాలనేది



కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రతీరోజూ ఇన్ని పండ్లు మాత్రమే తినాలి పండ్లు ఇష్టంగా తినేవారు ప్రతిరోజు మూడు నుంచి నాలుగు మాత్రమే పండ్లు తినాలి. 500 గ్రాములలోపు పండ్లను మాత్రమే తినవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఇంతకంటే ఎక్కువ మొత్తంలో పండ్లను తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరిస్తున్నారు. కనుక పండ్లు తినాలి అని భావించేవారు మితంగానే పండ్లు తినాలని గుర్తుంచుకోవాలి. ఇక పండ్ల జ్యూస్ లను చేసుకుని ఎక్కువగా తాగే వారు కూడా దయాబెటిస్ బాధితులుగా మారతారని హెచ్చరిస్తున్నారు. పండ్ల జ్యూస్ లు ఎక్కువగా తాగితే మంచిది కాదు... జాగ్రత్త పోషకాల పరంగా చూస్తే పండ్లను జ్యూస్ గా చేసి తాగడం వల్ల వాటిలో 60 శాతం యాంటీ ఆక్సిడెంట్లు తగ్గిపోతాయని ఇక పండ్లను జ్యూస్ గా చేసుకుని తాగే కంటే నేరుగా తినడం మంచిదని చెబుతున్నారు. కనుక పండ్లు అతిగా తినేవారు తప్పక మీ ఆలోచన మార్చుకోవాల్సిందే. అలా కాకుండా విపరీతంగా పండ్లను తింటే మాత్రం అనవసరమైన అనర్ధాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

## ఆలివ్ ఆయిల్ వాడుతున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి!

ఆలివ్ ఆయిల్ అనేది ఆలివ్ పండ్ల నుండి తీయబడిన ఒక రకమైన వంట నూనె. ఇది మధ్యధరా ప్రాంతంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆలివ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను చేకూరుస్తుంది, కానీ కొన్ని సందర్భాల్లో ఇది దుష్ప్రభావాలను కూడా కలిగిస్తుంది. ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా లేదా తప్పుగా తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను కలిగిస్తుంది. ప్రతి రోజూ ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను తెలుసుకుందాం.. 1. అలర్జీ ప్రతిచర్యలు: కొంతమందికి ఆలివ్ ఆయిల్‌కు అలర్జీ ఉండవచ్చు. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, దురద, ఎరుపుదనం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఒకవేళ మీకు ఆలివ్ ఆయిల్ తీసుకున్న తర్వాత ఇలాంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే దానిని తీసుకోవడం ఆపేసి వైద్యుని సంప్రదించాలి. 2. జీర్ణ సమస్యలు: ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు కలుగుతాయి. ఆలివ్ ఆయిల్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి, జీర్ణ సమస్యలు ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. 3. చర్మ సమస్యలు: ఆలివ్ ఆయిల్ అన్ని రకాల చర్మాలకు సరిపోదు. ముఖ్యంగా జిడ్డు చర్మం కలిగినవారు ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా వాడటం వల్ల మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఆలివ్ ఆయిల్‌లో ఒలియిక్ యాసిడ్ ఉంటుంది, ఇది చర్మం యొక్క సహజ నూనెలను తొలగించగలదు, దీనివల్ల చర్మం పొడిబారవచ్చు. కాబట్టి, మీ చర్మ తత్వాన్ని బట్టి ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించడం మంచిది.



మార్కెట్




## వైజాగ్‌లో వొడా ఐడియా 5జీ సేవలు

న్యూఢిల్లీ, : నిధులు లేక సతమతమవుతున్న ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా దేశవ్యాప్తంగా 5జీ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఇప్పటికే మెట్రో నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ..తాజాగా మరో 23 నగరాల్లో ఈ సేవలను స్టార్ట్ చేసింది. వీటిలో వైజాగ్‌తోపాటు అహ్మదాబాద్, ఆగ్రా, ఔరంగాబాద్, కొచ్చి, ఇండోర్, జైపూర్, కోల్‌కతా, లఖ్నో, మధురై, మలప్పురం, మీరట్, నాగపూర్, నాసిక్, పుణె, రాజ్‌కోట్, సోన్‌పేట్, సూరత్, త్రివేండ్రం, వడొదరలలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపింది. ఇప్పటికే సంస్థ ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, చండీఘడ్, పాట్నాలలో సంస్థ 5జీ సేవలను ప్రారంభించింది.

ఇంకా చదవల్సిన వార్తలు

### చిన్న మొత్తాలపై వడ్డీ యథాతథం

న్యూఢిల్లీ : చిన్న మొత్తాలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను పీపీఎఫ్, ఎన్ఎస్‌ఈల వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించడానికి సర్కార్ మొగ్గుచూపింది. దీంతో వరుసగా ఆరు త్రైమాసికాలుగా వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం విశేషం. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఈ వడ్డీరేట్లు వర్తించనున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. సుఖణ్య సమృద్ధి స్కీంపై 8.2 శాతం వడ్డీని, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌పై 7.1 శాతం, పోస్టాఫీస్ సేవింగ్ డిపాజిట్ స్కీంపై 4 శాతం, కిసాన్ వికాస్ పత్రాలపై 7.5 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

# పాన్ కార్డ్ నుంచి రైలు టికెట్ వరకు.. జులై ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఇవే..!




ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. రేపటి నుంచి జులై ప్రారంభం కానున్నది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారబోతున్నాయి. ఇవి సామాన్యుల దైనందిన జీవితం, ఖర్చులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపనున్నది. ఇందులో పాన్‌కార్డ్ నుంచి బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డుల వరకు రూల్స్ ఉన్నాయి. ఈ కొత్త నిబంధనలు అమలులోకి వస్తే మీ జేబులపై భారం పడొచ్చు. కొన్ని సందర్భాల్లోనూ ఊరట కలిగించే అవకాశాలున్నాయి. అయితే, జులై ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఓసారి చూద్దాం..!

పెరగనున్న రైలు టికెట్ చార్జీలు..

జులై ఒకటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరగనున్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ, నాన్ ఏసీ క్లాస్ చార్జీలను పెంచేందుకు రైల్వేమంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తున్నది. నాన్ ఏసీ (స్లీపర్, సెకండ్ సీటింగ్) కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరుగనున్నది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి సెకండ్ క్లాస్ రైలు టికెట్ల ధరలు, ఎంఎస్‌టీలో ఎలాంటి మార్పులు ఉండవు. కానీ, 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. ఆ ప్రయాణికులు ప్రతి కిలోమీటర్‌కు అర పైసా చెల్లించాల్సి ఉంటుంది.

తత్కాల్ టికెట్ల బుకింగ్ ఇక కఠినం..

రైల్వేశాఖ జులై ఒకటి నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌ను కఠిన తరం చేసింది. ఇకపై తత్కాల్ టికెట్లు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌తో ఆధార్ లింక్ చేసిన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. జులై ఒకటి నుంచి ఓటీపీ ఆధారిత అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దాంతో ఆధార్ అకౌంట్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో రైల్వే ఏజెంట్లు బుకింగ్ చేసేందుకు అనుమతి ఉండదు. ఏజెంట్లు పెద్ద ఎత్తున టికెట్లను బుక్ చేస్తున్నారని విమర్శల నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. దాంతో ప్రయాణికులకు ఊరట కలుగనున్నది.

పాన్‌కార్డు రూల్స్‌లో మార్పులు..

పాన్ కార్డుల రూల్స్ సైతం మారబోతోన్నాయి. జులై ఒకటి నుంచి కొత్త పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు కాపీని అందించడం తప్పనిసరి. సీబీడీటీ ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నది. మీకు ఇప్పటికే పాన్, ఆధార్ కార్డు ఉంటే.. వాటిని లింక్ చేయడం తప్పనిసరి. ఈ రెండింటిని నుసంధానించేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు అనుమతి ఇచ్చింది.

### క్రెడిట్ కార్డ్ బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ

అన్ని రకాల క్రెడిట్ కార్డుల బిల్లుల చెల్లింపు కోసం కొత్త వ్యవస్థ అందుబాటులోకి రాబోతున్నది. భారత్ బిల్ చెల్లింపు వ్యవస్థ (%దీద్రీూ%) వ్యవస్థ ద్వారానే అన్ని క్రెడిట్ కార్డ్ బిల్లులను చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. ఈ నిర్ణయంతో బిల్ డెస్క్, ఫోన్‌పే, క్రెడ్ వంటి యాప్‌లను ప్రభావితం చేసే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఎనిమిది బ్యాంకులు మాత్రమే బీబీపీఎస్ సౌకర్యాన్ని ప్రారంభించాయి.

### ఎక్కువ గంటలు పనిచేయొద్దు.. ఉద్యోగులకు ఇన్ఫీ కీలక సూచన

దేశం పురోగతి సాధించాలంటే యువత 70 గంటలు పనిచేయాల్సిందేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో పని గంటలపై ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు తాజాగా కీలక సూచన చేసింది. నిర్దేశిత పనివేళలు ముగిసిన తర్వాత అదనంగా పని చేయొద్దని ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉద్యోగులకు ఈమెయిల్స్ ద్వారా సూచిస్తోంది. ఉద్యోగులు అదనపు పని గంటలు, ఒత్తిడి, నిద్రలేమి కారణంగా అనారోగ్యం బారిన పడుతున్నట్లు సంస్థ గుర్తించింది. ఈ మేరకు ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ కీలక సూచన చేసింది. ఇన్ఫోసిస్ ప్రస్తుతం హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తోంది. దీని ప్రకారం ఇన్ఫీ ఉద్యోగులు నెలకు పది రోజులు ఆఫీసుకు రావాల్సి ఉంటుంది. ఉద్యోగులు వారంలో ఐదు రోజులు.. రోజుకు సగటున 9:15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. అంతకంటే ఎక్కువ సమయం పనిచేస్తున్న వారిని హెచ్‌ఆర్ విభాగం గుర్తించి వారికి వ్యక్తిగతంగా ఈమెయిల్స్ పంపుతోంది. ముఖ్యంగా రిమోట్‌గా పనిచేస్తున్న వారికి ఏ రోజు ఎన్ని గంటలు పనిచేసిందీ ఈమెయిల్‌లో పేర్కొంటోంది. పనివేళలు ముగిసిన వెంటనే విశ్రాంతి తీసుకోవాలని, పని మధ్యలో విరామం తప్పనిసరి అని ఆ మెయిల్స్‌లో సూచిస్తోంది. పని గంటల తర్వాత ఆఫీస్ పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేస్తోంది. నారాయణమూర్తి వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ ఉద్యోగుల వ్యక్తిగత ఆరోగ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ఇన్ఫీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# ఆంధ్రప్రదేశ్

## ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్19 : వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

## ఎపిలో పురపాలక ఎన్నికలకు రంగం సిద్ధం

### 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహణ

అమరావతి,ఆగస్ట్19 : ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణలో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లను యథాతథంగా అమలు చేస్తూ ముందుకెళ్లనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలక శాఖ కమిషనర్, సంచాలకులు ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 123 పురపాలక సంఘాలకు గానూ 100 చోట్ల త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది నవంబర్ నాటికి పదవీ కాలం పూర్తి చేసుకోనున్న మరో 13 చోట్ల కూడా ఇప్పుడే ఎన్నికలు జరపనున్నారు. న్యాయపరమైన వివాదాలు, ఇతర సమస్యల కారణంగా మిగిలిన 23 పురపాలక సంఘాల్లో ప్రస్తుతానికి ఎన్నికలు సాధ్యపడవని ప్రభుత్వం తెలిపింది. 16వ ఆర్థిక సంఘం తాజా మార్గదర్శకాల ప్రకారం.. స్థానిక సంస్థలకు నిధులు మంజూరు కావాలంటే ప్రజలతో ఎన్నికైన పాలకవర్గం తప్పనిసరి. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోతే పట్టణ స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదముంది. రాజ్యాంగబద్ధమైన పాలనతో పాటు, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎన్నికల పక్రియను వేగవంతం చేసింది. ఈ పక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘంతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకోవాలని పురపాలక శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

## మండలిలో డిఎస్సీపై వైసిపి వాయిదా తీర్మానం

### తిరస్కరించిన ఛైర్మన్..కాసేపు మండలి వాయిదా

అమరావతి,ఆగస్ట19 : ఏపీ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు మూడో రోజు ప్రారంభమయ్యాయి. బుధవారం శాసనమండలిలో మెగా డీఎస్సీపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ వాయిదా తీర్మానాన్ని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు తిరస్కరించారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పోడియం వద్ద వైసీపీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆందోళనతో శాసనమండలిలో గందరగోళం నెలకొంది. డీఎస్సీపై చర్చ పెట్టాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. పోడియాన్ని చుట్టుముట్టి ఆ పార్టీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మెడలో నల్ల కండవాలతో ఆ పార్టీ సభ్యులు సభకు వచ్చారు. వైసీపీ సభ్యులు ఆందోళనతో ఏపీ శాసన మండలిని చైర్మన్ కాసేపు వాయిదా వేశారు. వైసీపీ సభ్యులు సభను గౌరవించటం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. చైర్మన్ సభను ఆర్డర్‌లో పెట్టాలని సూచించారు. చైర్మన్ టేబుల్‌ను కొడుతూ ఎందుకు నినాదాలు చేస్తున్నారని ప్రశ్నించారు. సభా మర్యాద కాపాడాల్సిన బాధ్యత సభ్యులపైనా ఉందని తెలిపారు. మనోహర్ వ్యాఖ్యలపై చైర్మన్ కొయ్యే మోషేను రాజు అసహనం వ్యక్తం చేశారు. సభా నిర్వహణ, నిబంధనల గురించి మీకు బాగా తెలుసు అని అన్నారు. వారిపై ఎలాంటి చర్యలు ఎలా తీసుకోవాలో మీకు తెలుసునని చెప్పారు. సభ సంప్రదాయాల ప్రకారం జరగాలని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ హయాంలో కూడా మీరు చైర్మన్‌గా వ్యవహరించారని అన్నారు. రెడ్ లైన్ గీసి విపక్షాల వాళ్లు దాటి వస్తే సస్పెండ్ చేశారని ప్రస్తావించారు. ఇప్పుడు కూడా అలాగే చేసేందుకు మీకు అధికారాలున్నాయని తెలిపారు. మూడు రోజులుగా సభకు అంతరాయం కలిగిస్తుంటే చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. చైర్మన్‌ను కించపరచాలనే ఆలోచన తమకు లేదని.. ఆయనకు పవర్స్ ఉన్నాయని చెప్పారు.

## యువతకు ఉద్యోగాలు కల్పించాలి

### అఖిల భారత యువజన సమాఖ్య డిమాండ్


ఏలూరు, ఆగస్టు 19 : అఖిల భారత యువజన సమాఖ్య అధ్యర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ విధానాల కారణంగా యువత నిరుద్యోగం, ఉపాధి, వలసలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఏలూరు జిల్లా కన్వీనర్ రాజు ఆందోళన వ్యక్తం చేసారు . ప్రతి సంవత్సరం కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు, మరోవైపు ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. పోటీ పరీక్షల్లో జాప్యం, పేపర్ లీకులు, పరీక్షల రద్దు, నియామక ప్రక్రియలో అవకతవకల వల్ల నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన జాబ్ క్యాలెండర్, 4 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, కొత్త పరిశ్రమల ఏర్పాటు వంటి హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేసారు. మరోనేత కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి, ఎంఎస్ఎంఇ రంగాన్ని బలోపేతం చేసి స్థానిక యువతకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలనీ, పేపర్ లీకులు, పరీక్షల అవకతవకలను అరికట్టి నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, యువతకు ఉపాధి హక్కుకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని డిమాండ్ చేసారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏఐవైఎఫ్ మాజి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ తదితరులు మాట్లాడగా, కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య యువజన సమాఖ్య మాజీ నాయకులు భజంత్రి శ్రీనివాస్, నాగం అచ్చుత్, కొండేటి విక్రమ్,నవీన్, బి గిరి, సాయి, బ సురేష్, సిద్దు పాల్గొన్నారు

# త్యాగం మీది? అండ మాది

### వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం

### నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు



అమరావతి, ఆగస్ట్ 19 : వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.రూ.518 కోట్ల మేర పరిహారం అందజేతవెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్లైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

## బిసిల పట్ల కట్టప్పలా మారిన జగన్

### బిసి రిజర్వేషన్లపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి

అమరావతి,ఆగస్ట్19 : రాష్ట్రంలో బీసీల పాలిట జగన్మోహన్ రెడ్డి కట్టప్పలా వ్యవహరించి వెన్నుపోటు పొడిచి అన్యాయం చేశారని ఆదోని నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఆయన బీసీ రిజర్వేషన్లపై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయించడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 16,800 మంది బీసీలకు అవకాశం దక్కుతుందన్నారు. బీసీ వర్గీకరణ చేపట్టి రాజకీయ పదవులు అందరికీ అందేలా చూడాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం బీసీలను రాజకీయంగా వాడుకునేందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని జీవోలు జారీచేసి.. చివరికి 24 శాతానికి కుదించి తీవ్రంగా అన్యాయం చేశారన్నారు. నీతి ఆయోగ్ సూచనలు మేరకు ప్రత్యక్ష విధానంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాం నుంచి బీసీల పట్ల తెలుగుదేశం పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆదోని పట్టణంలో రహదారులను విస్తరించి ట్రాఫిక్ సమస్యలను తగ్గించాలని ఆదోని భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరారు. 1987 తర్వాత ఇప్పుడు 2025లో వంద అడుగుల వెడల్పుతో మాస్టర్ ఎ÷-లాన్ వచ్చిందన్నారు. దీనిని అమలు చేసి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రత్యక్ష విధానంలో నిర్వహించడం వల్ల పారదర్శకతతో పాటు అక్రమాలకు తావుండదన్నారు. గత వైకాపా పాలనలో ఆదోని పురపాలక సంఘంలో ఇద్దరు ఛైర్‌పర్సన్‌లను మార్చిన ఘనత ఆ పార్టీకే దక్కిందన్నారు. ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకొస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియ బాధ్యతాయుతమైంది

### సమస్యలు ఉత్పన్నం కాకుండా విధులు నిర్వర్తించాలి

ఏలూరు, ఆగష్టు, 19 : ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా కు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయం నుండి బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల ప్రక్రియ బాధ్యతాయుతమైన విధులతో కూడుకున్నదని, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు, సిబ్బంది నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి సమీకరణ, సిబ్బంది, భద్రతా ఏర్పాట్లపై పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు. ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 541 గ్రామ పంచాయతీలలోని 5664 వార్డులలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలియజేసారు.

## ఏపి ఓమ్నిబస్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) బిల్లుకు శాసనసభ ఆమోదం

### సభలో బిల్లును ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి, ఆగస్టు19 : ఆంధ్రప్రదేశ్ ఓమ్నిబస్ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) బిల్లు-2026కు శాసనసభ ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాలు మూడవ రోజున స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లును న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రవేశపెట్టారు. మంత్రి ఫరూక్ ప్రవేశపెట్టిన బిల్లులోని ముఖ్యాంశాలను ప్రశంసిస్తూ వాటికి పూర్తి మద్దతు తెలుపుతూ బిల్లును ఆమోదించాలని ఎమ్మెల్యే రామాంజనేయులు కోరారు. ప్రతిపాదనలకు సభ్యుల ఆమోదంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.బిల్లును ప్రవేశపెట్టినప్పుడు మంత్రి ఫరూక్ శాసనసభలో బిల్లు ముఖ్య ఉద్దేశంతో పాటు అందుబాటులోకి వచ్చే సులభతరమైన విధానాలను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లుతో రాష్ట్రంలో విశ్వాస-ఆధారిత నియంత్రణ చట్రాన్ని పెంపొందించుటకు, పౌరుల యొక్క జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుచుటకు, మరియు కార్యకలాపాల నిర్వహణను వేగవంతం చేయుటను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం సూచించిన నియంత్రణల సడలింపు, అనుసరణ భారాన్ని తగ్గించే సంస్కరణలను అమలు చేయడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని మంత్రి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ చట్టం-1999 క్రింద ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అంతర్జాతీయ ప్రమాణాలు మరియు మార్గదర్శకాలు ఆధారంగా ఉండేలా చేసినట్లు, నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు సంబంధించిన ప్రస్తావనలను తొలగించినట్లు, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ల పునరుద్ధరణ కోసం థర్డ్-పార్టీ ఫైర్ ఆడిట్ ఏజెన్సీలు అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి, వాటి ఎంపానెల్మెంట్కు సంబంధించిన అర్హతలు, ప్రమాణాలు, విధులు, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణా నిబంధనలను చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ సింగిల్ విండో క్లియరెన్స్ చట్టం- 2002 కింద పరిశ్రమలకు సంబంధించిన అనుమతులపై క్రమబద్ధమైన పర్యవేక్షణ, స్పష్టమైన అధికారాలతో పాటు తప్పనిసరి ఎస్కలేషన్ అథారిటీతో కూడిన రాష్ట్ర మరియు జిల్లా కమిటీలతో కూడిన రెండు అంచెల సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయడాన్ని ప్రతిపాదించామని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ చట్టం- 2017 లో సేవలు తిరస్కరించబడినప్పుడు లేదా నిర్ణీత గడువులో అందించనప్పుడు, దరఖాస్తుదారులు తామే స్వయంగా అప్పీల్ దాఖలు చేయాల్సిన అవసరం లేకుండా ఆటో-అప్పీల్ విధానం ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఏదైనా సేవ తిరస్కరించబడినా లేదా నిర్ణీత గడువులో అందించబడకపోయినా, అప్పీల్ స్వయంచాలకంగా దాఖలైనట్లుగా పరిగణించబడుతుందన్నారు. అప్పీలేట్ అథారిటీ 21 రోజుల్లోపు ఆ అప్పీల్‌ను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైతే సేవను అందించమని ఆదేశించడంతో పాటు, పరిహారం చెల్లించాల్సిందిగా కూడా ఆదేశించవచ్చునని పేర్కొంటూ మంత్రి ఫరూక్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ బిల్లును ప్రవేశపెట్టగా శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

## 'స్వాప్ దానం'కు అవకాశం

### శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి, ఆగస్టు 19 : జీవన్మృతుల ( బ్రెయిన్‌డెడ్ ) వ్యక్తుల అవయవదానానికి ముందుకొచ్చే కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.10,000 నుంచి ఆర్థిక సాయాన్ని రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు-2026పై బుధవారం శాసనసభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. అవయవదానం, ప్రాముఖ్యత, ప్రస్తుత పరిస్థితులు, బిల్లులోని ముఖ్యాంశాల గురించి వివరించారు. ఒక బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి ఎనిమిది అవయవాలను సేకరించి అవసరమైన వారికి అందించవచ్చని మంత్రి తెలిపారు.

## గల్లంతయిన మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

### అధికారులదో ఆరా తీసిన సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,ఆగస్ట్19 : సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ఎప్పటికప్పుడు గాలింపు చర్యలకు సంబంధించిన వివరాలు తెలియచేస్తూ ఉండాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన కోనసీమ జిల్లాలోని మత్స్యకారుల గాలింపు చర్యలపై సీఎం చంద్రబాబు బుధవారం ఆరా తీశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతోపాటు ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు వర్చువల్‌గా సమావేశమయ్యారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీని కనుగొనేందుకు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఈ సందర్భంగా వారిని ఆదేశించారు. గాలింపు చర్యలు ఏ మేరకు జరుగుతున్నాయని వారిని సీఎం అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్స్, మెరైన్ పోలీసులు గాలిస్తున్నారని సీఎంకు వారు వివరించారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు గాలింపు చర్యలను పర్యవేక్షిస్తోందని తెలిపారు. ఇప్పటికే రెండు డార్నియర్ విమానాలు, నేవీ బోట్లతో పాటు మరో ఏడు బోట్లతో గాలింపు చర్యలు చేపట్టామని ఉన్నతాధికారులు వివరించారు. పారాదీప్‌కు 14 నాటికల్ మైళ్ల దూరంలో కొన్ని పడవలను గుర్తించామని.. వాటి గురించి ఆరా తీస్తున్నామని చెప్పారు.కాకినాడ, భైరవపాలెం, విశాఖపట్నం, పారాదీప్ ప్రాంతాలకు చెందిన మత్స్యకారులను కూడా అప్రమత్తం చేసి గల్లంతైన బోటు ఆచూకీపై సమాచారం సేకరిస్తున్నట్లు సీఎం చంద్రబాబు దృష్టికి ఉన్నతాధికారులు తీసుకెళ్లారు.

## ప్రత్యక్ష ఎన్నికలతో ప్రయోజనాలు

### నేరుగా ఎన్నికైన వారికి ప్రజల్లో ఆదరణ

### అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,ఆగస్ట్19 : ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎన్నికల్లో నేరుగా ఎంపికైన వారికి బలమైన ప్రజామోదం ఉంటుందని అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం మేయర్, మున్సిపల్ చైర్మన్‌పై ఉండదని స్పష్టం చేశారు. వీరిద్దరు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సుదీర్ఘ అభివృద్ధి ప్రణాళికలు అమలుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చునని చెప్పారు. పెట్టుబడిదారులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని మేయర్, చైర్మన్ యాక్టివ్‌గా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వీరిద్దరిపై రాజకీయ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకూ అవసరమైన పనులు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అంతకుముందు అసెంబ్లీలో పురపాలక శాసనాల 4వ సవరణ బిల్లును మున్సిపల్ పరపాలన శాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన చట్ట సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగనుంది. ఇప్పటి వరకూ వీరిద్దరిని పరోక్ష పద్దతిలో ఎన్నుకుంటున్న సంగతి తెలిసిందే.


### రాయదుర్గం పోలీసులకు కోర్టు నోటీసులు

హైదరాబాద్,ఆగస్ట్19 : పోక్సో కేసులో నిందితుడిని వేధించి చిత్రహింసలకు గురిచేశారన్న ఆరోపణల నేపథ్యంలో రాయదుర్గం పోలీసులకు రాజేంద్రనగర్ కోర్టు నోటీసులు జారీ చేసింది. రిమాండ్ సమయంలో నిందితుడి ఒంటిపై గాయాలను న్యాయవాది కోర్టుకు చూపించారు. దీంతో రాజేంద్రనగర్ కోర్టు తక్షణమే నిందితుడిని విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. నిందితుడిని వేధింపులకు గురిచేసిన అంశంపై షోకాజ్ నోటీసులు జారీచేసింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని రాయదుర్గం పోలీసులను కోర్టు ఆదేశించింది. నిందితుడి రిమాండ్ రిజెక్ట్ చేస్తూ బెయిల్ మంజూరు చేసింది.




# ఓటిటిలోకి శ్రీనివాస మంగాపురం

తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.




# టాక్సిక్ ..పెద్దల సినిమా మాత్రమే

## పిల్లలు చూడొద్దన్న నటుడు యశ్

సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్ యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకోవాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం' అని చెప్పారు. ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్ మాట్లాడారు. విమర్శలను తోసిపుచ్చారు. 'ఈ చిత్రం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. కథ నిర్దిష్టమైన దిశకు చేరుకోవాలంటే ప్రతి పాత్రలోని వేర్వేరు పొరలను ఆవిష్కరించడం చాలా ముఖ్యం. ట్రైలర్, పాటలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవి కేవలం రెండు పాత్రల మధ్య ప్రేమను ఆవిష్కరించే సన్నివేశాలు మాత్రమే. వాటిని అలా మాత్రమే చూడండి. గీతూ మోహన్‌దాస్ ఒక దర్శకురాలు.. మహిళలకు కూడా భావోద్వేగాలు పంచుకునే హక్కు ఉంటుంది. కేవలం పబ్లిసిటీ కోసం కాకుండా, కథలోని ప్రాధాన్యతను బట్టే ఆయా సన్నివేశాలు చిత్రీకరించాం' అని యశ్ అన్నారు.




# 24న మహాకాళి ఫస్ట్ గ్లింప్స్

పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుం డగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్

అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.



# అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

## వాయిదా వార్తలను ఖండించిన టీమ్

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ - వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పు లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.



# వియత్నాం టూర్‌లో సమంత, రాజ్ నిడుమోరు

టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం వియత్నాంలో తన భర్త, ప్రముఖ దర్శక-నిర్మాత రాజ్ నిడిమోరు తో కలిసి బేబీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే తాము మొదటి బిడ్డకు స్వాగతం పలకబోతున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేకమైన క్షణాలను ఆస్వాదించేందుకు ఈ క్యూట్ కపుల్ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు. అక్కడి సుందరమైన ప్రదేశాలను చుట్టేయడంతో పాటు, పలు రకాల ఫన్ యాక్టివిటీస్‌లో సమంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అక్కడి ప్రత్యేకమైన స్థానిక ఫుడ్‌ను టేస్ట్ చేస్తూ ఎంజాయ్ చేసిన వీడియోలు, ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ బేబీమూన్ పిక్స్ మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా, టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com